Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 250 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 13 గురువారం 2025




## ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు

# పలు సంస్థల క్యూ

### లోకేశ్‌ను కలిసిన ఫార్చ్యూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

### పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి: ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చ్యూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్



మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మెన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు.

కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాకపోవడంతో ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకలేదు. దీంతో యువత చాలా నష్టపోయింది.

గత జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారు. అందుకే..

ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమల ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

## సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త 50 నోటు



**ముంబయి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో ఈ నోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరుతో ప్రింట్ అయినవే సర్క్యులేషన్‌లో ఉన్నాయి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతేడాది డిసెంబర్‌లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహాత్మ గాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ బుధవారం తెలిపింది. ప్రస్తుతం చలామణీలో ఉన్న పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ పేర్కొంది.

## బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోతున్నాయి

మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి



**అమరావతి:** బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు. బుధవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. పౌల్ట్రీల్లో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీల్లో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మరోవైపు తెలంగాణలో సైతం లక్షలాది కోళ్లు ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నాయి. ఇక మార్కెట్‌లో చికెన్ ధరలు సైతం అమాంతంగా పడిపోయాయి. కేజీ చికెన్ ధర రూ. 150గా ఉంది. అయినా చికెన్ కొనుగోలు చేసేందుకు వినియోగదారులు భయాందోళనలకు గురవుతోన్నారు.



## మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..

# అందరి లెక్కలు తేలుస్తా

### చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే

### సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు

### రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత

### గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామిల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని,

మిగతా 2లో



## గ్రూప్-2 పరీక్షల హాల్‌టిక్కెట్లు విడుదల

అమరావతి: ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది.

# మాఘపూర్ణిమతో కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

కోటిన్నరకు పైగా భక్తులు వచ్చినట్లు వెల్లడ

**ప్రయాగ్‌రాజ్:** ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా కన్నుల పండువగా కొనసాగుతోంది. దేశ, విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. కుంభమేళాలో మరో పుణ్య ఘట్టమైన మాఘ పూర్ణిమ వేళ బుధవారం మధ్యాహ్నం 12గంటల వరకే త్రివేణీ సంగమం, ఇతర ఘాట్‌ల వద్ద దాదాపు 1.60 కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. బుధవారం మాఘ పూర్ణిమ వేళ భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో మరింత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు కుంభ్ మేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు.

ఈ మాఘ పూర్ణిమ స్నానంతో తమ నెల రోజుల కల్పవాసీ దీక్ష ముగించుకొని దాదాపు 10లక్షల మంది మహా కుంభమేళా నుంచి తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పార్కింగ్ స్థలాలను మాత్రమే వినియోగించాలని అధికారులు కల్పవాసీలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, భక్తులపై హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. లఖ్‌నవూలోని తన అధికారిక నివాసం నుంచి సీఎం యోగి ఆదిత్యనాథ్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. వార్‌రూమ్‌లో సీఎంతో పాటు డీజీపీ ప్రశాంత్ కుమార్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి



సంజయ్ ప్రసాద్, సీఎం కార్యాలయం అధికారులు ఉన్నారు.

మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే తన సతీమణితో కలిసి త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం ఆచరించారు. ప్రయాగ్‌రాజ్‌కు మంగళవారమే చేరుకున్నారు. సాధారణ యాత్రకుడిగా పడవపై సంగమం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. మరోవైపు, ఫిబ్రవరి 11వ తేదీ వరకు మొత్తంగా 46.25 కోట్ల మంది భక్తులు మహా కుంభ్‌కు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు వెల్లడించారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..అందరి లెక్కలు తేలుస్తా

ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు



వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్దాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినా వదిలిపెట్టం.

తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం.

## శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

హైదరాబాద్,: తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతంరిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పై అసెంబ్లీలో లెక్కలతో సహా సీఎం సభ దృష్టికి తెచ్చారని, అసెంబ్లీలో చర్చ సందర్భంగా అనేక రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సలహాలు సూచనలు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే సహేతుకంగా, స్పష్టంగా చేశామని ఆయన పేర్కొన్నారు. 3.1శాతం మంది మాత్రమే ఇంటి యజమానులు సర్వేలో పాల్గొనలేదన్నారు. కొద్దిమంది ఇంటికి తాళాలు వేసి వెళ్లారని ఆయన తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వాళ్ళు ఉద్దేశపూర్వకంగా సర్వేకు రాలేదని, సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్నీ కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం. పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

# 'స్థానిక' ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే!

**హైదరాబాద్:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని



భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ,

జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో పంచాయతీ ఎన్నికలపై సీఎస్ శాంతి కుమారి, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ వచ్చిన వెంటనే షెడ్యూల్ రిలీజయ్యే అవకాశం ఉంది. 42శాతం సీట్లు ఇవ్వడానికి సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో పాత పద్ధతినే అమలు చేస్తారని తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు యాభైశాతం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. అంతకన్నా ఎక్కువ సీట్లు కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఉభయ సభలను సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది.

ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్..

ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్

## సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త 50 నోటు

ముంబయి,: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో ఈ నోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరుతో ప్రింట్ అయినవే సర్క్యులేషన్‌లో ఉన్నాయి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతేడాది డిసెంబర్‌లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహాత్మ గాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని

నిర్ణయించినట్లు ఆర్‌బీఐ బుధవారం తెలిపింది. ప్రస్తుతం చలామణీలో ఉన్న పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ పేర్కొనింది.


## పోలింగ్ డేటా అత్యంత భద్రం

**న్యూఢిల్లీ:** లోక్‌సభతో పాటు ఆయా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ డేటా తారుమారు అయ్యిందంటూ కొంతకాలంగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించారు. 'పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సహా లక్షలాది మంది సిబ్బంది పోలింగ్ డేటాలో పాలు పంచుకుంటారు. కాబట్టి, పొరబాటు జరగడానికి ఆస్కారం ఉండదు. ఈసీ నిష్పక్షపాతంగా ఉండే వ్యవస్థ. అత్యంత నమ్మకమైనది. ఎవరైనా తప్పు చేస్తే మా వ్యవస్థ సహించదు. పోలింగ్ డేటా వ్యవస్థ పకడ్బందీగా ఉంది. ఎటువంటి తప్పిదాలకు తావులేదు' అని 'లోక్‌సభ 2024 అట్లాస్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పేర్కొన్నారు. సార్వత్రిక సమరానికి సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ డేటా లో తేడాలు ఉన్నాయంటూ ఇటీవల ప్రతిపక్షాల నుంచి ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

**న్యూఢిల్లీ:** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## ప్రారంభమైన మినీ మేడారం



హైదరాబాద్:ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది.

## ఇంత వరకు హెూంగార్డులకు జీతాలు ఇవ్వకపోడం సిగ్గుచేటు


**హైదరాబాద్:** చిన్నజీతాలతో జీవితాలు నెట్టుకొచ్చే వారికి 12 రోజులు గడుస్తున్నా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హెూంగార్డులకు 12 రోజులు గడస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హెూంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు. హెూంగార్డులకు వేతనాలు తక్షణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## జీహెచ్ఎంసీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించింది : కోదండరామ్

హైదరాబాద్:జీహెచ్ఎంసీ కార్మికులు చేస్తున్న సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జనసమితి మద్దతు ఇచ్చిన ఐఎన్‌టీయూసీ అనుబంధ మునిసిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో జరిగిన జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్, సత్యజిత్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అదిల్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి శివకుమార్, టీజేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ, జీహెచ్ఎంసీ కార్మిక యూనియన్ నాయకులతో కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చిస్తానన్నారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, ఎల్‌బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్లకు చెందిన పలువురు ఉద్యోగులు, కార్మికులు సంజీవరెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జోనల్ ప్రెసిడెంట్ శివకుమార్, కార్యదర్శి శరణ్‌జిత్‌సింగ్, నాయకులు శివరాజ్, మహేష్, నరసింహ, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కొలువులు

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డీఎస్సీ 2008లో నష్టపోయిన బాధితులకు మరోవారంలో కొలువులు దక్కనున్నాయి. గతంలోనే ఈ మేరకు ప్రకటన ఇచ్చనప్పటికీ దానిని రేవంత్ సర్కార్ నిలబెట్టుకోలేదు. దీంతో మరోమారు డీఎస్సీ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అయితే ఈసారైనా ప్రభుత్వం మాటమీద




నిలబడుతుందో.. లేదో.. అన్నది వేచిచూడాల్సిందే. అసలు సంగతేమంటే.. డీఎస్సీ-2008లో నష్టపోయిన మొత్తం 1399 మంది అభ్యర్థులకు విద్యాశాఖ వారం రోజుల్లో కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వారందరినీ సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జీటీ)లుగా నియమిస్తూ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉమ్మడి ఏపీలో అప్పట్లో చివరి నిమిషంలో తీసుకున్న నిర్ణయంతో ఉత్తమ మార్కులు సాధించినా.. మెరిట్ జాబితాలో ఉన్నప్పటికీ బీఈడీ అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యారు. దీంతో అప్పటి నుంచి తమకు న్యాయం చేయాలని వారంతా సర్కార్‌తో పోరాడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం వారందరికీ కాంట్రాక్టు విధానంలో ఎస్జీటీ ఉద్యోగాలను మినిమం టైమ్ స్కేల్ కింద ఇవ్వాలని 2024 సెప్టెంబరు 24న నిర్ణయం తీసుకుంది. 2008 డీఎస్సీలో నష్టపోయిన వారిలో 2,367 మంది అభ్యర్థులు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ లెక్కలు తీసింది. ఆ మేరకు వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన కూడా చేశారు. రేవంత్ సర్కార్ ఆదేశాల మేరకు వీరందరికి కాంట్రాక్టు విధానంలో ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చేందుకు అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు. మరో వారం రోజుల్లో వారికి నియామకపత్రాలు అందజేస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు గత ఏడాది నవంబర్‌లో ఈవీ నరసింహారెడ్డి ప్రకటించారు కూడా.

## సోమరులను తయారు చేస్తున్న
# ఉచిత పథకాలు

కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న



ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేందప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు

యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

### కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !

ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్దరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కులఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్దరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే
ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తుల నిధులకు సంబంధించిన అంచనాలు శనివారం లోపు పంపండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి12:**



వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు శనివారం లోపు పూర్తి స్థాయిలో పంపాలని, శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ తదితర వాటిని వినియోగిస్తున్నామని, అవసరమైన మరమ్మత్తుల మేరకు అంచనాలు తయారు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ కర్తలతో, ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస అవసర మరమ్మత్తులను త్వరితగతిన సంబంధిత శాఖ అధిపతులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి రానున్న శనివారం నాటికి పరిపాలన అనుమతులకు సమర్పించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ( డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, అవసరమైన మరమ్మత్తులు మరుగుదొడ్లు రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి ఏర్పాటుకు అంచనాల ప్రతిపాదనలు పూర్తి స్థాయిలో ఉండాలని సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు %ూూజుఔ×ణజ% ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని, ఏదైనా పొరపాట్లు చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. మరుసటి సమీక్ష సోమవారం నాడు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ టెలికాన్ఫరెన్స్ నందు జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యుఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగంలో నామ సంకీర్తన మోక్ష ప్రదాయని : టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భానుప్రకాష్ రెడ్డి

**అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా మెట్లపూజ**

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 12**





శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవ కార్యక్రమం భజన మండళ్ల సభ్యులకు మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదించే మహత్తరమైన కార్యక్రమని టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భానుప్రకాష్ రెడ్డి అన్నారు. దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం బుధవారం తెల్లవారుజామున తిరుపతిలోని అలిపిరి పాదాలమండపం వద్ద వైభవంగా జరిగింది. టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ పి.ఆర్.ఆనందతీర్థాచార్య ముందుగా మెట్లపూజ నిర్వహించి మెట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంతో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో శ్రీవారి మెట్లోత్సవం నిర్విఘ్నంగా జరుగుతుందని తెలియజేశారు. మానవులు జ్ఞాన పూర్వకంగా, శ్రద్ధతో, యోగ్యతానుసారంగా పని చేయాలని, శ్రేయో మార్గమైన ఇలాంటి అంశాలను అలవరుచుకుంటే జీవనం సుఖమయం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు చెందిన 3,500 మంది భజన మండళ్ల సభ్యులు పాల్గొన్నారు.

## శబ్బే బరాత్ సందర్భంగా ఖాబరస్థాన్ పరిశీలన ముస్లిం సోదరుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12 భుధవారం పట్టణంలో వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు 13.02.2025న జరగనున్న పవిత్ర శబ్బే బరాత్ సందర్భంగా, ముస్లిం సోదరులు ప్రశాంతంగా ప్రార్థనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించేందుకు జామియా మజీదు కమిటీ అధ్యక్షులు ఖాసీం బేగ్ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ మాజీ జిల్లా వక్ఫ్ ఉపాధ్యక్షులు కె. రియాజ్ అహమ్మద్ ఖాబరస్థాన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా, ముస్లిం సోదరులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు లైటింగ్, శానిటేషన్, తాగునీటి వసతులు, ప్రాంగణ శుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. రేపు రాత్రి జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం అన్ని సౌకర్యాలు సమకూర్చేలా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఖాబరస్థాన్‌లో శాశ్వత లైటింగ్ ఏర్పాటుకు రూ.2 లక్షల ప్రతిపాదన మునిసిపల్ కౌన్సిల్ ద్వారా ఆమోదం పొందింది. మునిసిపల్ కమిషనర్ గారి మార్గదర్శకంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు.బివిద్యుత్ శాఖ అధికారుల సహాయంతో తాత్కాలికంగా అదనపు లైటింగ్ ఏర్పాట్లు చేశారు. ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసేందుకు మరింత అనుకూలంగా ఉండేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ప్రతిపాదించారు.ఈ కార్యక్రమంలో మాజీ కో- ఆప్షన్ మెంబర్ రసూల్ ముస్లిం పెద్దలు, జామియా మజీదు కమిటీ సభ్యులుఈ సందర్భంగా, మునిసిపల్ కమిషనర్ విద్యుత్ శాఖ అధికారుల సహకారానికి జామియా మజీదు కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది"ముస్లిం సోదరుల భద్రత, సౌకర్యాల కోసం మా సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తాం" అని ఖాసీం బేగ్ పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన జామియా మజీదు కమిటీ అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని, ముస్లిం సమాజం కోసం మరిన్ని పనులు చేపట్టేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు.



## శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీకామాక్షి అమ్మవారికి వెండి ఆభరణాలు విరాళం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 12.**

కపిలతీర్థంలోని శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయంలోని శ్రీకామాక్షి అమ్మవారికి 9 కేజీల 115 గ్రాముల వెండి ఆభరణాలను తిరుమల వాస్తవ్యులు శ్రీ ఎస్వీ నరహరి దంపతులు బుధవారం విరాళంగా అందించారు. సుమారు రూ.9.28 లక్షలు విలువ చేసే 12 రకాల ఆభరణాలను కపిలతీర్థం ఆలయంలోని ఊంజల్ మండపం వద్ద టిటిడి తిరుపతి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంకు దాత అందజేశారు. దాత అందించిన వెండి ఆభరణాలలో అమ్మవారికి కిరీటం - 1, చెవులు - 2, చేతులు - 4, పాదాలు - 2, పీఠం - 2, అమ్మవారికి చీర - 1 ఉన్నాయి. అనంతరం ఆభరణాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాత శ్రీ ఎస్వీ నరహరి దంపతులను టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు.

ఈ కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఏఈవో శ్రీ కె. సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ కె.పి.చంద్రశేఖర్, డిఈ శ్రీ మల్లయ్య, టెంపుల్ ఇస్పెక్టర్ ఎ. రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 25 జీవెక్సీ సిడ్సు వారి రైతు అవగాహన సదస్సు

**ఉత్తేజిత శ్రీశైలం ప్రతినిధి**






ఫిబ్రవరి 12వ తేదీన జీనెక్స్ సీడు వారి మొక్కజన్ని రకము G.S-789 అవే రకము విధలా విటలాపురం గ్రామము మలకల్ మండలము గద్వాల జిల్లా రైతు పేరు: బి. చెన్నయ్య పాలము రకమల వేశాడు అతని పెరు జోనెక్సుడు మార్కెటింగ్ ఆఫీసరు. కె కొటేశ్వరరెడ్డి మాట్ల డుతో రైతు చెన్నయ్య పెరుచూని ముట్లుడూ.. ఇ రకం మంచిగా వస్తుంది ఒక ఎకమునకు పాదాల వర్షకాలము మరియు ఎండా కాలమునకు అనువైన పంట ఇరకము 6.5. 789 అనేరకము ఎకరమునకు 40 క్వింటాల నుండి 45 క్వింటాలు పంట దిగుబడి వస్తుంది అని ఈ జోశిక్స్
202327 మార్కెటింగ్ ఆఫీసరు /k కోటేశ్వర రెడ్డి
3 తు సదస్సులు రైతులతో మాట్లాడినారు. డిపి బ్యూటర్, పరమేశ్వర పై బ్రిడ్ సీడ్సు.వెంకటేశ్వర్లు మాట్లడుతు ఈ ఇరకా ఎన్ జి ఎస్ 789 650 నేను అమ్మె కంపెనీల కంటే ఈ ఇరకము జిఎస్.789 అనే రకము ఎకరమునకు 40 క్కింటల నుండి 45 కిసంటల వరకు ఎండుతుంది ప్రతి యెతక్కకావ లే కలనని కఠినారు సభడీలర్ యలసుధర్ 78965205600%ం శీష% నేను అమిద్ర కంపెనీల కంటే చాలా
దిగుబడి వస్త్రం రైతులు భిసినచో ఈ రకములు వడవ వేనని కరప మినది కంపెనీ ఎంప్లాయి భీమేస్ రైతులు అందరు రైతులు జిఎస్789 6205 వేయనడేనని మార్కెటింగ్ ఆఫీసులు కె కాటేశ్వరరెడి తెలియజేశారు

## జై కిసాన్ పార్కులో బహిరంగ వేలం పాట

### నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 12:**



నందికొట్కూరు పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ బేబీ బుధవారం పురపాలక సంఘమునకు చెందిన మార్కెట్ల వేలము 2025-26 ఆర్థిక సంవత్సరంనకు గాను వారపు సంత, దిన కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఫీజులు, జంతు వధశాల మరియు మాంసపు మార్కెట్ సంబంధించి తేది:15-02-2025 న ఉదయం: 11.00 గంటలకు మునిసిపల్ కార్యాలయము జైకిసాన్ పార్క్ నందు బహిరంగ వేలం సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కాబట్టి ఆసక్తి కలవారు సాల్వెన్సీ సర్టిఫికెట్ తో బహిరంగ వేలం నందు పాల్గొనవలసినదిగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ ఆసక్తి ఉన్నవారు పాల్గొనవలసిందిగా మీడియా ద్వారా తెలియజేశారు.

ఉత్తేజిత దినపత్రిక

# మైనారిటీ కాలనీ టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ధిదారులను చేర్చాలనీ ప్రదర్శన మున్సిపల్ కమిషనర్ కు వినతి:సిపిఐ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12 భుధవారం పట్టణంలో మైనార్టీ కాలనీలో నిర్మించిన టిడ్కో ఇళ్లకు తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి,ఆ ఇళ్లలోకి లబ్ధిదారులను చేర్చాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్, కూరగాయల మార్కెట్ మీదుగా మున్సిపల్ కార్యాలయం చేరుకుని ధర్నా చేపట్టడం జరిగిందని లిభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శిజి.రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలని లక్ష్యంతో ఎమ్మిగనూరు పట్టణంలో 4271 టిడ్కో గృహాలు నిర్మించడం జరిగిందని, అందులో శివనగర్ కాలనీలో 3200 గృహాలు, మైనార్టీ కాలనీలో 1024 టిడ్కో గృహాలు నిర్మించి వాటిని సంపూర్ణంగా లబ్ధిదారులకు ఇవ్వకుండా తూతూ మంత్రంగా రిజిస్ట్రేషన్ పత్రాలు చేతిలో పెట్టి చేతులు




దులుపుకోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తయిన టీడ్కో గృహాలు లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వకుండా మున్సిపల్ కార్యాలయం కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పుకుంటున్నారని వారు తెలిపారు.మైనారిటీ కాలనీలో నిర్మించిన టీడ్కోగృహాలకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా 10 సంవత్సరాలు పూర్తి చేయడం జరిగిందని, దీంతో ఆ ప్రాంతం మొత్తం అడవిని తలపిస్తుందని పైగా ఆ ఇళ్లలో ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

డీడీలు కట్టిన లబ్ధిదారులు ఆ ఇళ్ల కోసం కళ్ళు కాయలు కాసేల ఎదురు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క అద్దె ఇంట్లో ఉంటూ ఇల్లు బాడుగలు కట్టలేక కుటుంబాలను పోషించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ టీడ్కో తక్షణమే మౌలిక సదుపాయాలు

కల్పించి లబ్ధిదారులు చేర్చాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆ టిడ్కో గృహాల్లోకి లబ్ధిదారులు చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కెసి జబ్బర్,

దాదావలి, తిమ్మ గురుడు, మల్లికార్జున గౌడ్,రవి, నరసింహులు,ఖాదర్, కాజా, మాలిక్, హనుమంతు, జయన్న, అబ్బాస్,షేక్షావలి, ఇస్మాయిల్, నబి, అబ్దుల్లా, రఫీక్, సాబ్,దస్తగిరి,వీరేశు, లక్ష్మన్న, సుంకన్న, ఆంజనేయులు,ఖరీఫ్, వీరితోపాటు బాధితులురేమాటమహబూబ్ బీ, ఆశాబి, లక్ష్మి, రేష్మ, శామీమ్, మహమ్మద్ బీ, రమిజ,శేకనబీ, ముంతాజ్,ఫాతిమాబీ తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యాన్ని ఇంటింటికి వేయాలి

**నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ డిమాండ్**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12, భుధవారం ప్రజాస్పందన కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ బి. నవ్య గారికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్ రిప్రజెంటేషన్ ఇస్తూ ఈ సందర్భంగా చార్లెస్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎండియు వెహికల్ ఆపరేటర్, 104 లో కోఆర్డినేటర్ గా, మరియు డ్రైవర్ గా ఇలా మూడు విధాల ఉద్యోగాలు చేస్తూ కలగట్ల , గార్లదిన్నె గ్రామాలకు మాత్రం రేషన్ పంపిణీ చేయకుండా ఇంటింటికి వాహనం ద్వారా పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ బాధిత గ్రామస్తులు అడిగితే ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతూ వున్న లిఎండియూ ఆపరేటర్ ను విధుల నుంచి తొలగించి కలగట్ల, గార్లదిన్నె గ్రామాల ప్రజలకు వాహనం ద్వారా వీధి వీధిన తిరిగి రేషన్ పంపిణీ చేసి ప్రజల అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఎమ్మిగనూరు తాసిల్దార్ శేషఫని మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సచివాలయ సిబ్బంది దే పాత్ర కీలకం.... డి ఎల్ డి ఓ.

**సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు... కమిషనర్.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 12 :**



మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో సచివాలయ సిబ్బంది దే కీలక పాత్ర అని జిల్లా అభివృద్ధి అధికారి సూర్యనారాయణ సిబ్బందికి తెలిపారు. నందికొట్కూర్ మున్సిపాలిటీ లోని జై కిసాన్ పార్క్ లో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అధ్యక్షతన 14 సచివాలయాల సిబ్బందిచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా వార్డుల్లో పనిచేసే సచివాలయ సిబ్బంది పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు. వీటిలో ఏదైనా తేడా జరిగితే అందుకు బాధ్యత వహించాల్సింది సచివాలయ సిబ్బం దే అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం కేటాయించిన పథకాలను పేదల దరిచేందుకు సిబ్బంది నీతి నిజాయితీగా వ్యవహరించాలని ఆమె కోరారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి, సీనియర్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి ,ఆర్ఐ భాష, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ మరియు స్థానికంగా సంక్షేమ భవన్ నిర్మాణ సాధనే లక్ష్యంగా యువకులు ముందుండి పోరాడాలి......!



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12 భుధవారం పట్టణంలోని ప్రధాన పోస్ట్ ఆఫీసుకు ఎదురుగా ఉన్న వాల్మీకి సంక్షేమ భవన్ ఆవరణలో వాల్మీకి సీనియర్ నాయకుడు BL నారాయణ గారి అధ్యక్షతన వాల్మీకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి,పూజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జరిగిన ఈ సమావేశంలో నాయకులు VGR కొండయ్య, BRK రామకృష్ణ, AE మల్లయ్య, పుండుకుర రంగన్న,కౌన్సిలర్ దయాసాగర్ లు మాట్లాడుతూ... రాష్ట్రంలో వాల్మీకి బోయలకు ఎస్టీ రిజర్వేషన్

పునరుద్ధరణ మరియు స్థానికంగా ఎమ్మిగనూరులో వాల్మీకి సంక్షేమ భవన్ నిర్మాణ సాధనకై వాల్మీకి యువకులు ఐక్యంగా

ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు జగ్గాపురం ఉరుకుందు, నామాల శ్రీరాములు,BT లక్ష్మన్న,ఎల్ఐసి రంగస్వామి, రాజు,రామంజి, వెంకటేష్, బజారి ,తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ డి.ఇ.ఓ గా నియమితులైన శంకర్ ప్రసాద్ ని అభినందించిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్లులి

**ఉత్తేజిత ప్రతినిధి**



నూతనంగా నియమించబడిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శంకర్ ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(APPSA) ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ లందరూ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా శంకర్ ప్రసాద్ నియామకంపై కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ప్రవేట్ పాఠశాలకు అండగా ఉంటూ ప్రవేట్ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాయలసీమ రీజియన్ అధ్యక్షులు దండే దస్తగిరి కోరారు. మృదుస్వభావి, మంచి వ్యక్తి, సహాయం చేసే గుణం ఉన్న వ్యక్తిని డిప్యూటీ డీఈవో గా నియమించడం అభినందనీయమని APPSA పొలిటికల్ సలహాదారుడు పడకండ్ల సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత విద్యానికేతన్ కరస్పాండెంట్ బాలచంద్రుడు, కానల నారాయణ స్కూల్ కరస్పాండెంట్ పాండే, సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ బత్తిన వెంకటేశ్వర్లు, కానాల స్లేట్ స్కూలు న్యామతుల్లా తదితర కరస్పాండెంట్లు పాల్గొని శంకర్ ప్రసాద్ ని అభినందించడం జరిగింది.

# వైద్యంను వ్యాపారంగా మారుస్తున్న రేఖా నర్సింగ్ హెూం ను సీజ్ చేయాలనీ,RMP లు ,ఆశా వర్కర్లకు కమీషన్ల ఆశ చూపి పేద ప్రజలను దోచుకుంటున్న

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 12 భుధవారం పట్టణంలో రేఖా నర్సింగ్ హెూం అని,గర్భిణీలకు,రోగులకు మౌలిక వసతులు కల్పించలేని లేని రేఖ నర్సింగ్ హెూం యాజమాన్యం పై కేస్ నమోదు చేయాలనీ,రేఖ ప్రైవేటు నర్సింగ్ హెూమ్ లో జరుగుతున్న వైద్యుల తప్పిదాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడంలో వైద్యశాఖ అధికారులు విఫలమయ్యారని PDSU, USFI, BC.SC.ST% మైనార్టీ విద్యార్థి సమైక్య సంఘాల ఆధ్వర్యంలో రేఖా హాస్పిటల్ కు వ్యతిరేకంగా ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది.

# పంచాయితీ ఎన్నికల వేళ కులాల బుజ్జగింపులు

**బిసి, ఎస్సీలను దువ్వుతున్న రాజకీయపార్టీలు**

**చట్టపరంగా సీట్లు ఇచ్చే ధైర్యం చేస్తాయా అన్నదే సమస్య**




**హైదరాబాద్:** తెలంగాణలో పంచాయితీ ఎన్నికల వేళ కుటగణన చిచ్చురేపుతోంది. పార్టీపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు. అన్ని పార్టీలు ఇలాగే చేయాలన్నారు. అసెంబ్లీలో బిల్లు పెట్టాలని బిజెపి, బిఆర్ఎస్ చేసిన డిమాండ్ ముందుకు రాలేదు. సుప్రీం తీర్పు మేరకు రిజర్వేషన్లు 50శాతం మించరాదు. దీంతో బిల్లు పెట్టే ప్రసక్తి ఉండదు. కానీ రాజకీయంకోసం బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఇప్పుడు అదే నినాదంతో ఊరూవాడా ఊరేగుతోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఎపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. జనాహభా లెక్కల ద్వారానే బిసిల లెక్కలు తేల్చాలన్న డిమాండ్ కూడా ఉంది. ఎస్సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకో వచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. దీంతో తెలంగాణలో ఓ అడుగు ముందుకు పడింది. అయితే అది సమగ్రంగా లేదని తాజాగా మందకృష్ణ అంటున్నారు. ఎబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా రిజర్వేషన్ల అంశంపై చర్చించడం లేదు. ఆయా రాష్ట్రాల్లో ఒత్తిడి కూడా కనిపించడం లేదు. తెలంగాణలో మాత్రమే ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసి, 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది. నివేదిక రావడంతో అసెంబ్లీలో దీనిని ప్రవేశ పెట్టారు. ఆమేరకు రిజర్వేషన్లు ప్రకటించారు. తెలంగాణలో బిసిలను, మాదిగలను మచ్చిక చేసుకునే ప్రయత్నాల్లో బిజెపిక దూకుడు పెంచింది. వారికి తామే వారసులం అన్నరీతిలో ప్రకటనలు చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా రాష్టట్రాలు ఎస్సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని సుప్రీకోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి అనే వ్యూహంలో ఉన్నాయి. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. తెలివిగా బిసి ఉద్యమనేత కృష్ణయ్యకు రాజ్యసభను, ఎస్సీవర్గీకరణ కోసం పోరాడిని మందకృష్ణకు పద్మశ్రీని ప్రకటించింది. ఇది రాజకీయ లబ్దికోసంచేసిందే తప్ప ప్రేమతో చేసింది కాదు. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటన్నదే ప్రశ్న. కులాల పరంగా వారికి న్యాయం చేయకుండా ఇలాంటి డ్రామాలు చేస్తున్నారు. ఇవ్వాళ్ళ ఈ గౌరవాలు ఇచ్చిన ప్రభుత్వం తమ డిమాండ్లను కూడా సానుకూలంగా పరిష్కరిస్తుందని భరోసా ఇవ్వగలరా. ఇప్పుడు బిసిలకు గాని, మాదిగలకు గాని వారి డిమాండ్లపై నిజాయితీగా పోరాడే కొత్త శక్తితో వీరు ముందుకు రావాలి. రాజకీయంగా సాధించే పటిమను ప్రదర్శించాలి. పంచాయితీ ఎన్నికల్లో ఆయా వర్గాలు తమ డిమాండ్లపై దృష్టి పెట్టి రాకీయ పార్టీల మెడలు వంచాలి.

ఉత్తేజిత దినపత్రిక


# పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై కేంద్ర మంత్రి ట్వీట్..

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ట్వీట్ చేశారు

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై కేంద్ర మంత్ర హర్దీప్ సింగ్ పూరీ ఆరా తీశారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ కేంద్ర మంత్రి ట్వీట్ చేశారు. మరోవైపు కేంద్ర మంత్రి చేసిన ట్వీట్‌కు పవన్ స్పందించారు. తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలియజేసిన పవన్ కళ్యాణ్.. మీ మాటలు నాకెంతో బలాన్ని ఇచ్చాయంటూ ట్వీట్ చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్‌కు ఇటీవల వైరల్ ఫీవర్ సోకిన సంగతి తెలిసిందే. అలాగే ఆయన స్పాండిలైటిస్ సమస్యతో బాధపడుతున్నారని డిప్యూటీ సీఎంవో వర్గాలు వెల్లడించాయి.

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని, స్పాండిలైటిస్ సమస్య కూడా ఆయనను ఇబ్బంది పెడుతోందని.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కార్యాలయం నాలుగు రోజుల క్రితం ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై కేంద్ర మంత్రి ఆరా తీశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ట్వీట్ చేశారు. " ఆంధ్రప్రదేశ్ డైనమిక్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారువేగంగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా.." అంటూ హర్దీప్ సింగ్ పూరి ట్వీట్ చేశారు.

మరోవైపు హర్దీప్ సింగ్ పూరీ ట్వీట్‌పై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు." కేంద్ర పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు నాపై చూపిన ప్రేమ, సానుభూతికి కృతజ్ఞతలు. మీ మాటలు నాకెంతో బలాన్ని ఇచ్చాయి.." అంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన ఎన్డీఏ కూటమిలో కీలక



భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వంటి బీజేపీ అగ్రనేతలతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. అలాగే కేంద్ర మంత్రివర్గంలోని పలువురు నేతలతో పవన్ కళ్యాణ్‌కు స్నేహం ఉంది.

ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు పవన్ కళ్యాణ్ త్వరలోనే దక్షిణ భారతదేశంలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించనున్నట్లు తెలిసింది. సనాతన ధర్మ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన దక్షిణ భారతదేశంలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించనున్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ కోరుతున్న సంగతి తెలిసిందే. తిరుపతిలో సభ నిర్వహించిన పవన్ కళ్యాణ్.. సనాతన ధర్మ పరిరక్షణకు వారాహి డిక్లరేషన్ కూడా ప్రకటించారు. కేంద్ర పెద్దలను కలిసి వారాహి డిక్లరేషన్ కూడా అందజేశారు. తాజాగా దేవాలయా ల సందర్శన చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం.

# ఏపీ హెూంమంత్రి అనిత పెద్ద మనసు..



ఏపీ హెూంమంత్రి రోడ్డు మార్గంలో శ్రీశైలం బయల్దేరి వెళుతున్నారు ఈ క్రమంలో పల్నాడు జిల్లా నర్సరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ దగ్గర బైక్ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదాన్ని చూసిన హెూంమంత్రి అనిత వెంటనే కాన్వాయ్ ఆపి.. బాధితుల దగ్గరకు వెళ్లారు. గాయపడ్డ యువతికి స్వయంగా సపర్యలు చేసిన తర్వాత వెంటనే వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. హెూంమంత్రి పెద్ద మనసుతో చేసిన సాయాన్ని అందరూ అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ హెూంమంత్రి అనిత పెద్ద మనసు చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువతికి స్వయంగా సపర్యలు చేశారు. హెూంమంత్రి అని శ్రీశైలం పర్యటనకు బయల్దేరి వెళుతున్నారు. మార్గ మధ్యలో పల్నాడు జిల్లా నరసరావుపేట బైపాస్ రోడ్డులోని వై జంక్షన్ దగ్గర సోమవారం ఉదయం బైక్ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ యువతికి గాయాలుకాగా.. అదే మార్గంలో వెళుతూ గమనించిన మంత్రి అనిత తన కాన్వాయ్‌ను ఆపారు. వెంటనే ఆమె గాయపడిన యువతి దగ్గరకు వెళ్లి సపర్యలు చేశారు. యువతికి మంచి నీరు అందించి ధైర్యం చెప్పారు. అనంతరం వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి బయల్దేరి మంత్రి శ్రీశైలం వెళ్లారు. రోడ్డు ప్రమాదం జరిగిందని తెలియగానే కాన్వాయ్ ఆపి కారు దిగి వచ్చిన హెూంమంత్రి అనిత యువతికి సపర్యలు చేయడంపై స్థానికులు అభినందించారు.

మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆరుగురు మంత్రులతో బృందాన్ని ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షించనుంది. ఈ కమిటీలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పయ్యావుల కేశవ్, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎన్ఎండీ ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డిలు ఉన్నారు. గతంలో జరిగిన ఘటనలతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం మల్లన్న ఆలయానికి వెళతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు సీఎం పట్టువస్త్రాలు అందజేస్తారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీశైలం మల్లన్నకు మంత్రులు పట్టు వస్త్రాలను సమర్పించేవారు. కానీ ఈసారి ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వస్తున్నారు. ఈ మేరకు ఆలయంలో తగిన ఏర్పాట్లు చేయనున్నారు. ఈ నెల 19 నుంచి మార్చి 1 వరకు ఈ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నా. పాతాళగంగ దగ్గర భక్తులు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

# వైసీపీలోకి టీడీపీ ఎమ్మెల్యే సొంత తమ్ముడు..

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.. ముఖ్యంగా చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. టీడీపీ ఎమ్మెల్యే తమ్ముడు వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారనే చర్చ నడుస్తోంది. ఆయన ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నట్లు సోషల్ మీడియాలో టాక్ నడుస్తోందది. ఒకవేళ ఎమ్మెల్యే తమ్ముడు వైఎస్సార్‌సీపీలో చేరితే మాజీ మహిళా మంత్రి సంగతేంటి.. ఆమె సీటుకు ఎసరు తప్పదా అనే చర్చ జరుగుతోంది. ఇంతకీ ఆ ఎమ్మెల్యే తమ్ముడు ఎవరు.. ఎవరి సీటుకు ఎసరు పెట్టాడంటే..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది.. కండువా కప్పుకునేందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారని సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే తమ్ముడు చేరితే.. వైఎస్సార్‌సీపీలో కీలకంగా ఉన్న మాజీ మంత్రి రోజా సీటుకు చిక్కులొచ్చాయా అంటూ జోరుగా చర్చ జరుగుతోంది.

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గానికి సంబంధించి సోషల్ మీడియాలో సరికొత్త ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు చిన్న కుమారుడు జదీష్ ప్రకాష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నెల 12న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరతారంటున్నారు. జగదీష్ వైఎస్సార్‌సీపీ పెద్దలతో చర్చించడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే జగదీష్ మాత్రం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఒకవేళ గాలి జగదీష్ కనుక వైఎస్సార్‌సీపీలో చేరికతో నగరి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారిపోతాయనే చర్చ జరుగుతోంది. జగదీష్ ఎంట్రీతో రోజాకు చిక్కులు తప్పవనే లెక్కలు మొదలయ్యాయి.. వైఎస్సార్‌సీపీలోనే మళ్లీ గ్రూప్‌ల గోల మొదలయ్యే ప్రమాదం లేకపోలేదు. అయితే జగదీష్ పార్టీలోకి వచ్చినా రోజాకు పార్టీలో ప్రాధాన్యం తగ్గకుండా చూసు కుంటామనే హామీ ఇచ్చారనే టాక్ కూడా వినిపిస్తోంది. అయితే ఇప్పటి వరకు జగదీష్ పార్టీలోకి వస్తున్నట్లు ఎక్కడా అధికారిక ప్రకటన మాత్రం లేదు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు

> నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడి పోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు.



మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంఛార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయి ంచింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజక వర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగు తోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది.

# నాలుగు లైన్లుగా..

ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే పనులు వేగవంతం అయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం, చింతపల్లి, పాడేరు, అరకు మీదుగా హైవే నిర్మిస్తున్నారు. మొత్తం 370 కిలోమీటర్ల హైవే నిర్మాణానికి కేంద్రం రూ.1, 575 కోట్లు మంజూరు చేయగా.. అల్లూరి జిల్లాలో పనులు వేగవంతం అయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుంచి హుకుంపేట, డుంబ్రిగుడ మీదుగా అరకులోయ మండలం కొత్తభల్లుగూడ వరకు జాతీయ రహదారి పనులు చేస్తున్నారు. అలాగే జి.మాడుగుల, జీకేవీధి, కొయ్యూరు, చింతపల్లి మండలాల్లో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. అరకులోయ మండలం కొత్తభల్లుగుడ నుంచి అనంతగిరి మీదుగా విజయనగరం జిల్లా బొడ్డవర వరకు భూమి సేకరణ జరుగుతోంది.

ఈ హైవేలో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 23 అడుగుల రోడ్డును 74 అడుగులకు విస్తరిస్తున్నారు. దీంట్లో 34 అడుగులు తారు రోడ్డు.. ఇరువైపులా 20 అడుగుల చొప్పున మట్టి రోడ్డు వేస్తున్నారు. కల్వర్టు, బ్రిడ్జిలు నిర్మాణం జరుగుతోంది. ఏజెన్సీ కావడంతో మలుపులు లేకుండా రోడ్డు మార్గం కోసం అవసరమైన చోట కొండల్ని కూడా తొలుస్తున్నారు. పాడేరు నుంచి అరకు లోయ వరకు



రోడ్డు రూపు రేఖలు పూర్తిగా మారిపోతున్నాయి. ఈ హైవేతో ఏజన్సీ ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతందంటున్నారు. ఈ హైవే 516ఈకి సంబంధించి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని హుకుంపేట మండలం కొట్నాపల్లి పంచాయతీ పరిధి పెదగరువు దగ్గర టోల్ ప్లాజాను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ ఇప్పటికే అవసర మైన రూమ్‌లు, కంపార్ట్‌మెంట్‌ల నిర్మాణం పనులు దాదాపు చివరి దశకు వచ్చాయి. రోడ్డు నిర్మాణం పూర్తికాగానే అక్కడ టోల్ వసూలు చేసే అవకాశం ఉదంటున్నారు. ఈ హైవేను రాజమహేంద్రవరం నుంచి రంపచోదవరం 44 కిలోమీటర్లు.. రంపచోడవరంటూ కారకపాడు 74 కిలోమీటర్లు.. కాకరపాడు టూ లంబసింగి మీదుగా పాడేరు 133 కిలోమీటర్లు.. పాడేరు నుంచి కొత్తభల్లుగుడకు 49 కిలోమీటర్లు.. కొత్తభల్లుగుడ నుంచి బొడ్డవరకు 43 కిలోమీటర్లు.. బొడ్డవర టూ విజయనగరం 27 కిలోమీటర్లు ఆరు బ్లాకులుగా నిర్మిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు మీదుగా విజయనగరం జిల్లాను కలుపుతూ ఈ నేషనల్ హైవే ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రధానంగా ఈ నేషనల్ హైవేతో గిరిజన ప్రాంతంలో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందంటున్నారు. ఏజెన్సీ మీదుగా ఒడిశాకు కనెక్టివిటీ ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్, తెలంగాణ నుంచి వచ్చే పర్యాటకుల వాహనాలకు సులభంగా ఉంటుంది. ఓ వైపు పర్యాటక రంగం, అలాగే సరుకుల రవాణా, స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయంటు న్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేం ద్రవరం నుంచి పాడేరు, అరకు ఏజెన్సీ మీదుగా విజయనగరానికి నేషనల్ హైవేను 2018లో ప్రతిపాదించారు. ఆ తర్వాత మెల్లిగా అడుగులుపడి ఇప్పుడు పనులు వేగవంతం అయ్యాయి.

# ఆ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌కు ఏటా రూ.10వేల కోట్లు నష్టమా?..

విశాఖపట్నం కేంద్రం దక్షిణకోస్త రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది.. ఆ పనులు కొనసాగుతున్నాయి. అయితే కొత్తవలస నుంచి బచేలి/ కిరండోల్ వరకు ఉన్న సెక్షన్‌ను కొత్త రైల్వే జోన్‌లో కాకుండా.. రాయగడ డివిజన్‌కు కేటాయించారు. దీంతో వాల్తేరు డివిజన్‌కు సరకు రవాణా ద్వారా ఏటా వచ్చే రూ.10 వేల కోట్ల రాబడి నష్టం అంటున్నారు. విశాఖపట్నం డివిజన్ భారీగా ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది అంటున్నారు.

విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. కేంద్రం నుంచి ఉత్తర్వులు కూడా రాగా.. కేంద్ర కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. అయితే కొత్త రైల్వే జోన్ ప్రకటన తర్వాత ఓ అంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది. కేంద్రం ఆంధ్రప్రదేశ్ మొత్తం జోన్ పరిధిలోకి తీసుకురాగా.. అదే క్రమంలో రాష్ట్రంలోనే కీలకమైన కేకే లైన్‌ను తూర్పు కోస్తా పరిధిలో నూతనంగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పరిధిలోకి మార్చేసింది. అయితే ఇప్పుడు ఈ నిర్ణయం చర్చనీయాంశం అయ్యింది. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో కలిపితే ఏపీ ఆదాయం కోల్పోతుందంటున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులు 'కొత్తవలస-కిరండూల్ (కె.కె.)లైన్‌ను రాయగడ డివిజన్‌కు అప్పగించడంతో విశాఖ డివిజన్‌కు నష్టం జరుగుతుంది' అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పందించిన పురందేశ్వరి ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లామని.. విశాఖపట్నం డివిజన్‌లో కె.కె.లైన్ ఉండేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయానికి నిధులు కేటాయించడంతో పాటు విశాఖ డివిజన్‌ను కూడా కొనసాగించడం మంచి నిర్ణయం అన్నారు. కేంద్రం రాష్ట్రానికి భారీగా నిధులు కూడా కేటాయిస్తోందన్నారు.

మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లోకి మార్చడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేకే లైన్ తూర్పు కోస్తా రైల్వే జోన్‌కి అత్యధిక ఆదాయం వస్తుందంటున్నారు. ఈ లైన్‌ను వదులుకుంటే విశాఖపట్నం రైల్వే డివిజన్‌కు ఆర్థికంగా నష్టం అంటున్నారు. ఈ రైల్వే లైన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలుపుతూ 446 కిలోమీటర్ల మేర ఉంటుంది. అయితే ఈ లైన్‌లో గనుల నుంచి విశాఖపట్నం పోర్టు వరకు ఐరన్ ఓర్ రవాణ చేస్తారు.. ఇలా ప్రతి ఏటా రవాణాతో రూ,10 వేల కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనాలు ఉన్నాయంటున్నారు. అందుకే కేకే లైన్‌లో విశాఖపట్నం డివిజన్‌లోనే డిమాండ్ వినిపిస్తోంది.

ఇప్పటికే కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లోనే కొనసాగించాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో విలీనం చేసే చర్యలను పునఃపరిశీలించాలన్నారు. మరోవైపు వామపక్షలు, ప్రజా సంఘాలు కూడా ఈ కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కేకే లైన్‌తో కూడిన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరి ఈ అంశంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది ఓకే చెబుతుందా లేదా అన్నది చూడాలి.

# కిరణ్ రాయల్ వ్యవహారంలో ఊహించని ట్విస్ట్..





జనసేన నేత, తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ వ్యవహారం అనుకోని మలుపు తిరిగింది. కిరణ్ రాయల్‌పై సంచలన ఆరోపణలు చేసిన మహిళను జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కిరణ్ రాయల్ తనను మోసం చేశారంటూ తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సదరు మహిళ సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. అయితే ప్రెస్ మీట్ ముగించుకుని బయటకు రాగానే జైపూర్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎస్వీయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఆన్‌లైన్ చీటింగ్ కేసులో ఆమెను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

జనసేన తిరుపతి ఇంఛార్జి కిరణ్ రాయల్ వ్యవహారం గత రెండు మూడు రోజులుగా హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. తన వద్ద డబ్బులు అప్పుగా తీసుకుని మోసం చేశాడని తిరుపతి మహిళ ఆరోపించడం, సెల్ఫీ వీడియో విడుదల చేయడం, ఆ తర్వాత విడుదలైన పలు వీడియోలు సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం అనూహ్య మలుపు తిరిగింది. కిరణ్ రాయల్‌పై ఆరోపణలు చేసిన మహిళను జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కిరణ్ రాయల్ వ్యవహారంపై సదరు మహిళ సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. తిరుపతిలోని ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. అయితే ఈ ప్రెస్‌మీట్ ముగించుకుని బయటకు రాగానే.. రాజస్థాన్‌కు చెందిన జైపూర్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

కిరణ్ రాయల్‌పై ఆరోపణలు చేసిన మహిళను ఆన్‌లైన్ చీటింగ్ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలిసింది. రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి వచ్చిన పోలీసులు.. ప్రెస్‌క్లబ్ నుంచి ఆమె బయటకు రాగానే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక ప్రెస్‌మీట్‌లో సదరు మహిళ కిరణ్ రాయల్ మీద మరిన్ని ఆరోపణలు చేశారు. కిరణ్ రాయల్ మాయమాటలు నమ్మి మోసపోయానని.. ఇప్పుడు పిల్లల భవిష్యత్ కోసమే తన పోరాటమని తెలిపారు. తన వెనుక ఏ పార్టీ లేదని స్పష్టం చేశారు. కిరణ్ రాయల్ నుంచి తనకు ప్రాణ హాని ఉందని ఆరోపించిన మహిళ.. ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలని కోరారు.

కిరణ్ రాయల్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావటంతో జనసేన పార్టీ కూడా చర్యలు చేపట్టింది. ఈ విషయమై పార్టీ అంతర్గత విచారణకు పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అయితే అప్పటి వరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కిరణ్ రాయల్‌కు స్పష్టం చేశారు.

# పృథ్వీ వ్యాఖ్యలపై వైసీపీ ఎమ్మెల్యే రియాక్షన్

విశ్వక్‌సేన్ హీరోగా నటించిన లైలా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లో నటుడు పృథ్వీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. 11 మేకలు అంటూ పృథ్వీ చేసిన స్పీచ్‌పై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ ఎమ్మెల్యే, యర్రగొండపాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్.. పృథ్వీ 11 మేకలు వ్యాఖ్యలపై రియాక్టయ్యారు. చిత్ర వేడుకల్లో నటులు హుందాగా ప్రవర్తించాలని తాటిపర్తి చంద్రశేఖర్ సూచించారు. రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు మంచిది కాదని అన్నారు. ఇప్పుడున్న 11 గొర్రెలే.. రేపు గర్జించే సింహాలవుతాయని.. శత్రువులను చీల్చి చెండాడుతాయని హెచ్చరించారు. వ్యక్తిగత కక్షలతో సినిమా ఇండస్ట్రీని బలి చేయవద్దని సూచించారు. రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవనే సంగతిని అందరూ గుర్తుంచుకోవాలని వైసీపీ ఎమ్మెల్యే సూచించారు.

మరోవైపు ఆదివారం జరిగిన లైలా సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ 150 మేకలు, 11 మేకలు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే వైసీపీని ఉద్దేశించే పృథ్వీ ఈ పొలిటికల్ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. 2019, 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి వచ్చిన సీట్లను పరోక్షంగా ప్రస్తావిస్తూ పృథ్వీ ఈ సెటైరికల్ వ్యాఖ్యలు చేశారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో హ్యాష్‌ట్యాగ్ బాయ్‌కాట్ లైలా అంటూ సోషల్ మీడియాలో వైసీపీ శ్రేణులు పోస్టులు పెడుతున్నాయి. మరోవైపు పృథ్వీ వ్యాఖ్యలపై హీరో విశ్వక్‌సేన్ కూడా విచారం వ్యక్తం చేశారు. అప్పుడు తాను వేదిక మీద లేదని.. ఉంటే, మైక్ లాక్కునే వాడినని చెప్పుకొచ్చారు. అందరికీ తాను క్షమాపణలు చెప్తున్నానని.. ఎవరో చేసిన వ్యాఖ్యలకు కష్టపడి తీసిన తన సినిమాను బలి చేయవద్దంటూ విశ్వక్ సేన్ కోరుతున్నారు.

మరోవైపు కమెడియన్ పృథ్వీ గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ తరుపున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించగా.. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్వీబీసీ ఛైర్మన్‌గా పృథ్వీకి అవకాశం ఇచ్చారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో.. పృథ్వీపై ఆరోపణలు రావటంతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి వైసీపీకి దూరమైన పృథ్వీ.. 2024 ఎన్నికల నాటికి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీకి దగ్గరయ్యారు. ఎన్నికల సమయంలో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ తరుపున ప్రచారం కూడా చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికల ఫలితాలను పరోక్షంగా ప్రస్తావిస్తూ పృథ్వీ మాట్లాడారని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.

# మీ స్టామినా పెంచి, ఆరోగ్యంగా ఉంచే ఫుడ్స్ ఇవే..!



కొందరికి కొంచెం దూరం నడవగానే, పరిగెత్తగానే ఆయాసం వస్తూ ఉంటుంది, వెంటనే ఓ చోట కూర్చుండి పోతారు. ఇంకొందరికి చిన్నపని చేసినా అలసటగా అనిపిస్తుంది, ఎక్కువసేపు ఏ పనీ చేయలేరు. ఈ సమస్యలు అన్నీ స్టామినా లేకపోవడం వల్ల వస్తాయని నిపుణులు అంటున్నారు. మనం ఏపని చేయడానికైనా స్టామినా అవసరం. శారీరకంగా, మానసికంగా యాక్టివ్‌గా ఫిట్‌గా ఉండటానికి స్టామినా చాలా అవసరం. మంచి స్టామినా బరువు తగ్గడానికి సహాయపడతాయి. స్టామినా ఎక్కువగా ఉంటే.. ఫిజికల్ యాక్టివిటీస్ ఎక్కువసేపు చేయగలం, దీంతో క్యాలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. స్టామినా పెరగడానికి పోషకా హారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ డైట్ రకరాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న సమతుల్య ఆహారం చేర్చుకోండి. మీ స్టామినా పెంచడానికి సహాయపడే ఆహార పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండ్లు.. అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, న్యాచురల్ షుగర్స్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అన్ని సీజన్లలో సులభంగా దొరికే.. అరటిపండ్లు మీ స్టామినా పెంచడానికి, మీరు యాక్టివ్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో స్మూతీలా తీసుకోవచ్చు, సాయంత్రం పూట స్నాక్‌గా తీస్నుకోవచ్చు.

ఓట్స్ ఓట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, విటమిన్ బి- కాంప్లెక్స్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడానికి తోడ్పడతాయి. ఓట్స్‌లోని పోషకాలు.. శక్తిని నెమ్మదిగా, స్థిరంగా విడుదల చేస్తాయి. ఓట్స్, బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి. మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తీసుకుంటే స్టామినా పెంచుకోవచ్చు. ?

క్వినోవా.. క్వినోవాలో ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, ఓర్పును మెరుగుపరచడానికి సహాయపడతాయి. మీ డైట్ తరచు ఇది చేర్చుకుంటే.. స్టామినా మెరుగుపరచుకోవచ్చు.

చియా సీడ్స్..చియా సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. చియా సీడ్స్ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి, వాపను తగ్గిస్తాయి. పెరుగు, వోట్మీల్, స్మూతీస్‌పైన చియా సీడ్స్ చల్లుకోండి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి, స్టామినా పెంచుతాయి. రోజూ ఉదయం పూట.. నానబెట్టిన బాదంపప్పులు తినండి. పాలకూరలో ఐరన్, మెగ్నీషియం, అవసరమైన విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది, ఆక్సిజన్ రవాణాను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది. మీ సలాడ్‌లు, శాండ్‌విచ్‌లు, స్టైర్-ఫ్రైస్ లేదా స్మూతీస్‌లో పాలకూరను యాడ్ చేసుకోండి. బీట్‌రూట్‌లో నైట్రేట్‌లు ఎక్కువగా ఉంటాయి, ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. వ్యాయామ పనితీరు, శక్తిని పెంచుతుంది. మీ స్టామినా పెంచుకోవడానికి, రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగండి.

కమల.. కమల పండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, న్యాచరల్ షుగర్స్ ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను మెరుగుపరుస్తాయి, అలసటను దూరం చేస్తాయి. శక్తిని పెంచుతాయి.

లీన్ ప్రోటీన్ మాంసాలు, గుడ్లు, చేపలు, టోఫూ వంటి ఆహారాలలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కండరాలను మరమ్మత్తు చేస్తే, శక్తిని ఉత్పత్తి చేస్తే అమైనో యాసిడ్లను అందిస్తుంది. శక్తిని మెరుగుపరచ౯డానికి, అథ్లెటిక్ పనితీరుకు మద్దతు ఇవ్వడానికి మీ భోజనంలో లీన్ ప్రోటీన్లను చేర్చుకోండి.

గ్రీన్ టీ.. గ్రీన్ టీలో కెఫిన్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను పెంచుతాయి, శక్తిని అందిస్తాయి, ఓర్పును పెంచుతాయి. దాని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మీ రెగ్యులర్ టీ బదులుగా గ్రీన్ టీ తాగండి.

# ఇలా క్లీన్ చేస్తే నగలు మెరిసిపోతాయి



బంగారం అంటే చాలా మందికి ఇష్టమే. వీటిని పార్టీలు, ఫంక్షన్లు, పండుగల సమయంలో ఎక్కువగా వేసుకుంటారు. అయితే, కొత్తగా కొన్నప్పుడు ఉన్నంత మెరుపు వాడే కొద్దీ ఉండదు. అలాంటప్పుడు వాటిని క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో చూద్దాం. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటి గిన్నెలో కొద్ది సోప్ వాటర్ వేయండి. అందులో బంగారు నగలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. తర్వాత టూత్ బ్రష్, సాఫ్ట్ బ్రష్‌తో రుద్దండి. తర్వాత కాటన్ క్లాత్‌తో నగలను తుడవండి. మీ బంగారు ఆభరణాలు కొత్తగా మెరుస్తాయి. మీ బంగారు ఆభరణాలు మెరవడానికి స్నానం చేస్తున్నప్పుడు, రెండు వారాలకి ఓ సారి ఇలా చేయండి.





వజ్రాలు, కెంపులు, పచ్చలు మొదలైన బంగారు ఆభరణాలను శుభ్రం చేయడానికి సబ్బు, నీటిని వాడొచ్చు. బంగారు ఆభరణాల్లోని మురికిని తగ్గిస్తుంది. ముత్యాలు మృదువైన పదార్థాలతో తయారు చేస్తారు. కాబట్టి, తేలికపాటి షాంపూతో క్లీన్ చేయండి. దీంతో క్లీన్ చేయడం మంచిది. దాని రంగు కూడా మారదు. కొద్దిగా టూత్ పేస్టు తీసుకుని బ్రష్‌పై పెట్టి నీరు కలిపి నగలపై రుద్దండి.

దీంతో దుమ్ము, ధూళి పోతుంది. మళ్ళీ నగల నుండి మురికిని క్లీన్ చేసేందుకు శుభ్రమైన నీటిలో ముంచిన మృదువైన వస్త్రాన్ని ఉపయోగించండి. టూత్‌పేస్టుతో మురికిని తగ్గిస్తాయి. బంగారు ఆభరణాలు గిన్నెలో ఉంచండి. అవి మునిగేవరకూ గోరువెచ్చని నీరు పోసి. దీని వల్ల ఆర్నమెంట్స్ నుంచి మురికి, జిడ్డు తగ్గుతుంది. ఆభరణాలను వేడి నీటిలో ఉంచి మెత్తని బ్రష్, కాటన్ క్లాత్‌తో క్లీన్ చేయాలి. నగలు ఇంకా జిడ్డుగా ఉంటే మెరుస్తాయి. వీటిని మరువొద్దు.. బంగారు ఆభరణాలను క్లీన్ చేసేటప్పుడు గట్టిగా స్క్రబ్ చేయొద్దు. మెల్లిగా చేయాలి. స్టోన్స్ ఉంటే వాటిని మరీ మెల్లిగా చేయాలి. రాళ్ళతో తయారైన వాటిని ప్రొఫెషనల్స్‌తోనే క్లీన్ చేయాలి. దీనివల్ల మెరుపు వస్తుంది. వీటిని ఎలా పడితే అలా కాకుండా వాటి కోసం కేటాయించిన కంటెయినర్‌లోనే పెట్టాలి.



# మగవారికి బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా..



చాలామంది మగవారిని ఇబ్బందిపెట్టే సమస్యల్లో బట్టతల ఒకటి. నలభై ఏళ్లు దాటిన తర్వాత, ఇలా జుట్టు రాలితే పెద్దగా పట్టించుకోరు. కానీ ఈ రోజుల్లో చిన్నవయస్సులోనే బట్టతల వచ్చేస్తోంది. చిన్నవయస్సులోనో బట్టతల వచ్చియ. వయస్సు మీదపడిన వారిలా కనిపిస్తుంటారు. దీని కారణంగా నలుగురిలో తిరగడానికి సిగ్గుపడుతుంటారు, ఆత్మన్యూనతకు గురవుతుంటారు. జన్యుపర౯మైన, హార్మోన్ కారణాల వల్ల పురుషులలో బట్టతల వచ్చే అవకాశం ఉంది. బట్టతల రావడానికి పురుష హార్మోన్ అయిన టెస్టోస్టిరాన్ జన్యు పరమైన కారణాలతో తలపై చర్మంలో డీ హైడ్రో టెస్టోస్టిరాన్‌గా మారిపోవడంతో వేగంగా వెంట్రుకలు ఊడిపోతాయి. యుక్త వయస్సులో టెస్టోస్టిరాన్ పెరుగుతున్న దశ నుంచే వెంట్రుకలు రాలిపోవడం మొదలవుతాయి. జన్యుపరమైన కారణాలు బట్టతల రావడానికి ప్రధాన కారణమైనప్పటికీ.. మగవారిలో బట్టతల రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

కొన్ని రకాల మందులు వాడితే..కొన్ని రకాల మందులు బట్టతలకు కారణం అవుతాయి. క్యాన్సర్, అధిక రక్తపోటు, డిప్రెషన్, ఆర్థరైటిస్ ట్రీట్మెంట్‌కు వాడే మందులు.. జుట్టు రాలడానికి కారణమవుతాయి. మీరు ఏదైనా మందులు వాడే ముందు.. జుట్టు రాలే ప్రమాదం గురించి వైద్యులతో మాట్లాడండి. కొన్ని సందర్భాల్లో, ప్రత్యామ్నాయ మందులు అందుబాటులో ఉండవచ్చు.

హార్మోన్ల అసమతుల్యత.. ముందుగా చెప్పినట్లుగా హార్మోన్ల అసమతుల్యత, ముఖ్యంగా అధిక పురుషుల బట్టతలకి దోహదం చేస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు, హార్మోన్ల చికిత్సల వంటి వైద్య పరిస్థితుల కారణంగా బట్టతల వచ్చే అవకాశం ఉంది. అంతర్లీనంగా ఉన్న హార్మోన్ల సమస్యకు చికిత్స చేయడం వల్ల జుట్టు రాలడాన్ని నివారించవచ్చు లేదా రివర్స్ చేయవచ్చు.

వయస్సు.. పురుషులలో వయస్సు పెరిగే కొద్దీ.. టెస్టోస్టెరాన్ స్థాయిలు క్రమంగా తగ్గుతూ ఉంటాయి. దీని కారణంగా జుట్టు రాలే అవకాశం ఉంది. దీన్ని నివారించలేనప్పటికీ.. ముందే మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే.. హెయిర్ ఫాల్ సమస్యను నివారించవచ్చు. ప్రత్యేకంగా రూపొందించిన జుట్టు సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగిస్తే.. మీ జుట్టు రాలకుండా నివారించవచ్చు. పోషకాహార లోపం..

పోషకహారలోపం కారణంగా.. జుట్టు రాలే అవకాశం ఉంది. విటమిన్లు ఎ, సి, డి, ఇ, బయోటిన్, ఐరన్ సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకుంటే.. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఒత్తిడి.. దీర్ఘకాలిక ఒత్తిడి సాధారణ హెయిర్ గ్రోథ్ సైకిల్‌కు అంతరాయం కలిగిస్తుంది, ఫలితంగా హెయిర్ ఫాల్ సమస్య ఎక్కువవుతుంది. దీర్ఘశ్వాస వ్యాయామాలు, మ్యూజిక్ వినడం వంటివి మీ ఒత్తిడిని తగ్గిస్తాయి.





వైద్య పరిస్థితులు.. స్కాల్ప్ ఇన్ఫెక్షన్లు, కీమోథెరపీ వంటి కొన్ని వైద్య పరిస్థితులు జుట్టు రాలడానికి కారణమవుతాయి. ఈ కేసులను నిర్వహించడంలో అంతర్లీన స్థితికి చికిత్స చేయడం, వైద్య సలహా తీసుకోవడం చాలా కీలకం.



హెయిర్‌స్టైలింగ్స్ ఎక్కువగా చేసుకుంటే బట్టతల వచ్చే అవకాశం ఉంది. హాట్ స్టైలింగ్ టూల్స్, కఠినమైన కెమికల్స్ ఎక్కువగా ఉపయోగిస్తే.. వెంట్రుకల కుదుళ్లు దెబ్బతింటాయి, ఇది హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది.స్మోకింగ్.. స్మోకింగ్ రక్తప్రసరణ, హెయిర్ ఫోలికల్స్‌పై హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది, హెయిర్ ఫాల్‌కు కారణం అవుతుంది. స్మోకింగ్ మానేస్తే మీ ఆరోగ్యానికి మంచి జరగుతుంది, బట్టతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# మగవారు ఫ్యాషన్‌గా...

డ్రెస్సింగ్‌ని బట్టి మనం ఫ్యాషన్‌గా కనిపిస్తుంటాం. కొంతమందికి ఫ్యాషన్‌గా కనిపించాలని ఉంటుంది. కానీ, ఏ టిప్స్ పాటించాలో తెలియదు. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించాలి. వాటి వల్ల చూడ్డానికి ఫ్యాషన్‌గా కనిపించడమే కాదు. కాన్ఫిడెంట్‌గా కూడా ఫీల్ అవుతారు. అందుకోసమే మగవారు ఫాలో అవ్వాల్సిన ఫ్యాషన్ హ్యాక్స్ గురించి తెలుసుకుందాం. అయితే, ఈ మధ్యకాలంలో జీన్స్ లూజ్‌గా వేసుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. కానీ, ఇది ఆడవారికి



బావుంటుంది. కానీ, మగవారికి అంతగా సెట్ అవ్వదు. కాబట్టి, మీకు పర్ఫెక్ట్‌గా కుదిరే జీన్స్ వేసుకోండి. దీని వల్ల చూడ్డానికి చక్కగా కనిపిస్తారు. చాలా మంది టీ షర్ట్స్ వేసుకుంటారు. వాటి మీదకి కచ్చితంగా మ్యాచింగ్ జీన్స్‌తో పేర్ చేయాలని గుర్తుపెట్టుకోండి. అప్పుడే ఆ డ్రెస్‌కి పర్ఫెక్ట్ లుక్ వస్తుంది. అంతేకానీ, అప్పర్ వేర్, లోయర్ వేర్ డిఫరెంట్‌గా ఉంటే చూడ్డానికి అస్సలు బాగోదు. ఏదైనా ఫ్యాషన్ వస్తే అంతా దానినే ఫాలో అవుతుంటారు. కానీ, అలా ఎప్పుడు చేయొద్దు. మీరు కూడా కొన్నింటిని ట్రై చేయండి. కొత్తకొత్తవి ట్రై చేయడంలో తప్పు లేదు. అయితే, అవి మనం వేసుకోవడానికి బావుంటాయా లేదా సూట్ అవుతాయా లేదా అని ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. ఎందుకంటే అందరికీ అన్ని సూట్ అవ్వవని గుర్తుంచుకోవాలి.

అదే విధంగా, మనం వెళ్ళే అకేషన్‌ని బట్టి డ్రెస్సింగ్ ఉండాలి. అన్నింటికీ ఒకే డ్రెస్సెస్‌ని వేసుకోవడం చేస్తుంటారు. అలా ఎప్పుడు కూడా వేసుకోవద్దు. గుడికి వెళ్లేటప్పుడు ట్రెడిషనల్, సినిమాకి వెళ్ళినప్పుడు ట్రెండీగా ఇలా అకేషన్‌ని బట్టి మీ డ్రెస్సింగ్ ఉండాలని గుర్తుపెట్టుకోండి.

# నాజుకుగా అవుతారు, సులభం కూడా..!



ప్రస్తుతం ఎంతోమంది ఎదుర్కొంటున్న సమస్య.. అధికబరువు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2 వందల కోట్ల మంది మధ్య వయస్కులు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అధిక బరువు కారణంగా శారీరక సమస్యలే కాదు.. మానసిక సమస్యలూ ఎదురవుతాయి. పెరిగిన బరువు తగ్గడానికి ఏవేవో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. మీరు ఈ కోవకు చెందినవారైతే.. 30-30-30 రూల్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. 30-30-30 రూల్ సులభంగా, ఆచరణాత్మకంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది మన లైఫ్‌స్టైల్, ఆహార అలవాట్లలో అర్థవంతమైన మార్పులు చేయడానికి తోడ్పడుతుంది. రోజువారీ కేలరీల తీసుకోవడం, శారీరక శ్రమ, తెలివిగా ఆహారాన్ని తీసుకోవడం వంటి నిర్మాణాత్మక విధానాన్ని 30-30-30 రూల్ ప్రోత్సహిస్తుంది. అసలు 30-30-30 రూల్ అంటే ఏమిటి, ఎలా పాటించాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఈ 30-30-30 రూల్‌లో మొదటి రూల్ క్యాలరీ కంట్రోల్‌పై దృష్టి పెట్టడం. ఈ రూల్ ప్రకారం మీ రోజువారీ క్యాలరీల ఇన్‌టేక్‌ను సుమారు 30% తగ్గించాల్సి ఉంటుంది. ఇది కష్టమేమి కాదు, ఇది రోజూ పాటిస్తే.. అలవాటుగా మారుతుంది. మీరు క్యాలరీ ఇన్‌టేక్ తగ్గించడానికి.. క్యాలరీల అవసరాలను కౌంట్ చేయండి. దీనికోసం దృష్టి పెట్టాలి. ఉదాహరణకు, మీ %ఱజుజు% రోజుకు 2,000 కేలరీలు ఉంటే, మీరు దాదాపు 1,400 కేలరీలు తినాలని టార్గెట్



పెట్టుకోండి. మీ డైట్‌లో సమతుల్య ఆహారం తీసుకోవాలి, పోషకాలు సమృద్ధిగా ఉండాలి. రోజూ సరిపడా నీళ్లు తాగాలి.

30 నిమిషాలు వ్యాయామం చేయండి.. ఈ 30-30-30 రూల్‌లో రెండో రూల్.. 30 నిమిషాల వ్యాయామం. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. వ్యాయామం మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది, తద్వారా శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలని టార్గెట్ పెట్టుకోండి. వాకింగ్, జాగింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి ఎక్సర్‌సైజ్‌లు చేయవచ్చు. మీరు కావాలనుకుంటే.. మీ వర్క్అవుట్ టైమ్‌ను పెంచుకోవచ్చు. ఏరోబిక్ వ్యాయామాలు.. మీ రొటీన్‌లో చేర్చుకుంటే కొవ్వు త్వరగా కరుగుతుంది. ఈ రోజుల్లో చాలామంది భోజనం చేసేప్పుడు ఫోన్, టీవీ లాంటివి చూస్తూ ఉంటారు. తినే ఆహారంపై ధ్యాస పెట్టరు. మీ భోజనాన్ని ఆస్వాదించడానికి కనీసం 30 నిమిషాలు కేటాయించండి. ప్రతి ముద్దను, బైట్‌ను ఆస్వాదించండి. మైండ్‌ఫుల్‌గా తినడం వల్ల కడుపు త్వరగా నిండిన ఫీలింగ్ వస్తుంది, అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. మీ ఆహారాన్ని నెమ్మదిగా నమలండి, దీంతో జీర్ణక్రియపై పనిబారం తగ్గుతుంది, శరీరం పోషకాలను బాగా గ్రహిస్తుంది. మీ ఆహారాన్ని ఎంజాయ్ చేస్తూ, బుద్ధి పూర్వకం గా తింటే.. బరువు తగ్గడమే కాదు, మీ ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, సమతుల్య ఆహారం, మైండ్‌ఫుల్ ఈటింగ్ దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును కూడా తగ్గిస్తాయి.



# మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లే..

నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం. ఇందులో భాగంగానే మానసిక సమస్యలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తారు. ముఖ్యంగా పిల్లలు ఈ సమస్యలతో సతమతమవ్వకుండా తల్లిదండ్రులు, టీచర్స్ కీ రోల్ పోషిస్తారు. పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి. అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసికంగా ఆరోగ్యంగా చేయడానికి ఈ రోజు కీ రోల్ పోషిస్తుంది. మంచి జీవితాన్ని అనుభవించాలంటే మానసిక, శారీరక ఆరోగ్యం చాలా అవసరం. ఈ రోజు లక్ష్యం ఏంటి.. చుట్టు పక్కల ఉన్నవారు వారి ఆలోచనలు బహిరంగంగా పంచుకోవడానికి, సపోర్ట్ ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒకరికి ఒకరు సపోర్ట్ చేయాలి. పేదరికం, హింసకు గురవ్వడం, శారీరక, మానసిక మార్పుల కారణంగా పిల్లల్లో ముఖ్యంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఆరుగురిలో ఒకరికి మానసిక సమస్యలొస్తాయి. అందుకే టీనేజ్‌లో ఉన్న వారి సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించడం వల్ల ఫ్యూచర్ బెటర్‌గా ఉంటుంది.ప్రపంచ వ్యాప్తంగా 10 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న ఏడుగురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అయితే, వీటికి రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్స్ ఉండవు.

టీనేజ్‌లో సమస్యలు.. టీనేజ్‌లో ఉన్నవారికి మానసిక సమస్యలు రావడం సాధారణం. పెద్దవారిలో కంటే యువకుల్లో ఆందోళన సమస్యలు ఎక్కువగా ఉంటాయి. 10 నుంచి 14 సంవత్సరాల వయస్సులో 3.6 శాతం మందికి ఆందోళన, 1.1 శాతం మందికి డిప్రెషన, 15 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న వారికి 4. 6 శాతం మందికి ఆందోళన, 2.8 శాతం మందికి డిప్రెషన్ వంటి సమస్యలతో ఉన్నారని చెబుతున్నారు. ఇది వారి చదువుపై ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. దీని వల్ల ఒంటరితనం పెరిగి డిప్రెషన్ ఆత్మహత్యలకి కారణమవుతుంది. టీనేజ్‌లోని పిల్లలకి వారి ప్రవర్తనలో మార్పులు సహజం. వారికి అటెన్షన్ డెఫిసిట్, హైపర్ యాక్టివ్ డిజార్డర్, ఏకాగ్రత లేకపోవడం, హైపర్ యాక్టివ్ వంటి సమస్యలతో పాటు సంబంధం లేకుండా ప్రవర్తించొచ్చు. 10 నుంచి 14 సంవత్సరాల వయసు ఉన్నవారికి 3. 1శాతం, 15 నుంచి 19 సంవత్సరాల వయసులో 2.46 శాతం మందికి ప్రవర్తనా సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. ఇవే కాకుండా, అనోరెక్సియా, ఆత్మహత్య ఆలోచనలు వంటి సమస్యలతో పాటు శరీర బరువు పెరగడం వంటి సమస్యలు తగ్గేందుకు ఏం చేయాలో చూద్దాం. పిల్లలు తమ ఫ్యూచర్ లైఫ్ ఎలా ఉండాలనే టెన్షన్‌లో ఉంటారు. ఇలాంటప్పుడు మానసికంగా దృఢంగా ఉండాలి. అదే విధంగా మీరు కావాలనుకుంటే ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవాలి.

# యూపీఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ



ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది. ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# నెలకు ఈఎంఐ ఎంత కట్టాలి..?

దాదాపుగా దేశంలోని అన్ని ప్రముఖ బ్యాంకులు లోన్లు ఆఫర్ చేస్తుంటాయి. ఇప్పుడు చిన్న చిన్న అవసరాలకు కూడా బ్యాంకుల్లో లోన్ల కోసం చూస్తున్నారన్న సంగతి తెలిసిందే. అయితే పర్సనల్ లోన్లు, కార్ లోన్లు, ఎడ్యుకేషనల్ లోన్లు, హోం లోన్లు ఇలా చాలానే ఉంటాయి. ఇప్పుడు దేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో లోన్ వడ్డీ రేట్లు, ఈఎంఐల గురించి తెలుసుకుందాం.

ఇటీవలి కాలంలో మన దేశంలో కార్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగిపోయిందని చెప్పొచ్చు. ఎలా అయినా కారు కొనాలనేది కొందరికి అవసరం అయితే.. ఇంకొందరికి లక్ష్యంగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్లో ఏ ఆదాయ వర్గానికి సరిపడా అలా అని వివిధ రకాల మోడళ్ల కార్లు అందుబాటులో ఉన్నాయి. దాదాపుగా అన్ని బ్యాంకులు ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు విరివిగా కార్ లోన్లు ఇవ్వడం వల్ల కూడా కార్లు కొనే వారి సంఖ్య పెరిగిపోయింది. ఎక్కడైనా లోన్ విషయానికి వస్తే క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందని చెప్పొచ్చు. సాధారణంగానే క్రెడిట్ స్కోరు 700



కంటే ఎక్కువగా ఉంటే లోన్ పొందే సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని చెప్పొచ్చు.

అయితే క్రెడిట్ స్కోరు 750, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది. చాలా బ్యాంకులు సాధారణంగా కారు ఆన్- రోడ్ ధరలో 80 నుంచి 90 శాతం వరకు లోన్ ఇస్తుంటాయి. కొన్ని బ్యాంకులైతే కారు విలువపైన 100 శాతం వరకు కూడా ఫైనాన్సింగ్ ఇస్తుంటాయి. అయితే లోన్ వడ్డీ రేట్లు బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. ఒక్కో దాంట్లో ఒక్కో విధంగా ఉంటాయని చెప్పొచ్చు.

అందుకే బ్యాంకుల్లో లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లతో పాటుగా ప్రాసెసింగ్ ఫీజులు, రీపేమెంట్ ఛార్జీలు, ఇతర ఛార్జీల గురించి తెలుసుకోవాలి. ఇప్పుడు కార్ లోన్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఏ విధంగా ఉన్నాయి. ఇంకా ప్రతి రూ. లక్ష లోన్‌పై 7 సంవత్సరాల వ్యవధికి ఈఎంఐ ఎలా ఉందో తెలుసుకుందాం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 9.10 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ప్రతి రూ. లక్ష లోన్‌పై రూ. 1614 ఈఎంఐ పడుతుంది. ఐసీఐసీఐ బ్యాంకులో కూడా 9.10 శాతం నుంచే ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ కూడా ఈఎంఐ రూ. 1614 గా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేట్లు 9.40 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1629గా ఉంది. యాక్సిస్ బ్యాంకులో 9.30 శాతం నుంచి వడ్డీ రేట్లు షురూ అవుతున్నాయి. ఇక్కడ కూడా 9.30 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. ఈఎంఐ రూ. 1624గా ఉంది.

కోటక్ మహీంద్రా బ్యాంకులో 7.70 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1544 గా ఉంది. కెనరా బ్యాంకు



**క్రెడిట్ స్కోరు 750, అంతకం టే ఎక్కువ ఉన్న వారికి లోన్ వడ్డీ రేట్లు కాస్త తక్కువే ఉంటాయి. ఇక లోన్ కాలవ్యవధి 7 సంవత్సరాల వరకు ఉంటుంది.**

8.70 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 1594 గా ఉంది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంకులో వడ్డీ రేట్లు రేట్లు 8.70 శాతంగానే ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 8.75 శాతం నుంచి వడ్డీ రేట్లు ప్రారంభమవుతున్నాయి. ఈఎంఐ రూ. 1596 గా ఉంది.

# రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్..

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం. ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. 90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు. సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పిం చి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించా రని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు.

ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలి జెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు. ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# ఒక్క కారణంతో సెన్సెక్స్ 700 డౌన్..!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ఇవాళ సెన్సెక్స్ ఏకంగా 700 పాయింట్ల వరకు కోల్పోయింది. దలాల్ స్ట్రీట్‌పై ప్రభావం చూపిన అంశాలను ఓసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఈ వారాన్ని దేశీయ స్టాక్ మార్కెట్లో నష్టాలతో ప్రారంభించాయి. కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తొలిరోజు ట్రేడింగ్ అనుకూలంగా ఉంటుందని అంతా భావించినా ట్రంప్ రూపంలో పిడుగుపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రకటించిన క్రమంలో అది వివిధ దేశాల మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పడిపోయాయి. ఒక దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా నష్టపోయింది.

బడ్జెట్ రోజు శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద ముగిసిన సెన్సెక్స్ సోమవారం నాటి ట్రేడింగ్‌లో 77,064 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 76,756 కనిష్ఠ స్థాయని తాకింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1.30 గంటల సమయం కాస్త కోలుకుని సెన్సెక్స్ 350 పాయింట్ల నష్టంతో 77 వేల 156 వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే నిఫ్టీ 50 ఇండెక్స్ 143 పాయింట్లు కోల్పోయి 23,338 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ బ్యాంక్స్ ఇండెక్స్ 0.59 శాతం నష్టపోగా నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1.27 శాతం నష్టపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో వాణిజ్య యుద్ధం తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. అది అంతర్జాతీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది. ఆసియా మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. జపాన్ నిక్కీ, కొరియా కోస్పీ 3 శాతానికిపైగా నష్టపోయాయి. మరోవైపు.. భారత రూపాయి మారకం విలువ తొలిసారి రూ.87 మార్క్ దాటింది. ట్రంప్ టారిఫ్ పాలసీతో డాలర్ బలపడడంతో రూపాయి విలువ పడిపోయింది. వీటితో పాటుగా విదేశీ పెట్టుబడిదారులు తమ నిధులను దేశీయ మార్కెట్ల నుంచి మళ్లిస్తుండడమూ ఒక కారణంగా తెలుస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, విప్రో, ఐచర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు సగటున 2.50 శాతం లాభంతో కొనసాగుతున్నాయి. అయితే, లార్సెన్, ఓఎన్‌జీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్, బీపీసీఎల్, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, వంటి ప్రధాన కంపెనీల షేర్లు 3 శాతానికిపైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి.

# దేశం గొప్పగా మారాలంటే.. భారం మోయాల్సిందే..

ముందునుంచీ చెప్పినట్టుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్ర దేశాలైన కెనడా, మెక్సికోలపై ఆయన భారీగా పన్నులు విధించారు. ఆ రెండు దేశాల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం.. చైనా నుంచి దిగుమతి అయ్యే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసి.. మరో వాణిజ్య యుద్ధానికి తెరతీశారు.



మరోసారి వాణిజ్య యుద్ధానికి డొనాల్డ్ ట్రంప్ తెరలేపడంతో అటు ప్రపంచ దేశాలతో పాటు అమెరికన్లు ఆందోళనకు గురవుతున్నారు. మిత్రదేశాలైన కెనడా, మెక్సికోతో పాటు చైనాలపై భారీగా దిగుమతి సుంకాలను విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం ప్రతీకార చర్యలకు కారణమవడంతోపాటు ధరలు కూడా పెరిగే ప్రమాదముందనే ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో స్పందించిన అమెరికా అధ్యక్షుడు.. దేశం గొప్పగా మారాలంటే.. దిగుమతి సుంకాల పెంపుదల భారం మోయాల్సిందేనని అమెరికన్లకు తేల్చిచెప్పారు. వాణిజ్య భాగస్వామ్య దేశాలపై సుంకాల పెంపుతో పౌరులు ఆర్థిక భారం మోయాల్సి రావచ్చున్నారు. అయితే, ఈ విషయంలో తప్పక ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత దిగుమతి సుంకాల పెంపు తప్పదని ట్రంప్ స్పష్టం చేశారు. వాణిజ్య లోటు ఉన్న దేశాలపై సుంకాలు విధిస్తానని చెబుతూ వస్తున్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం పన్నులను విధిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. అమెరికన్లను రక్షించాల్సిన అవసరం ఉందన్న ట్రంప్.. అధ్యక్షుడిగా పౌరులందరికీ భద్రత కల్పించడం తన బాధ్యత అని తెలిపారు. అక్రమ వలసదారులను, డ్రగ్స్‌ను దేశ సరిహద్దుల్లోకి రాకుండా తరమికొడతానని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చానని, దానికి తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు.

అటు, ట్రంప్ నిర్ణయంపై కెనడా, మెక్సీలు తీవ్రంగా స్పందించారు. ఆ దేశాలు ప్రతీకార చర్యలకు ఉపక్రమించాయి. ఇందులో భాగంగా 155 బిలియన్ కెనడియన్ డాలర్ల విలువైన అగ్రరాజ్యం దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తునట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రకటించారు. మెక్సికో సైతం అదే దారిలో వెళ్తోంది. తాము కూడా అమెరికా దిగుమతులపై సుంకాలు విధిస్తామని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ప్రకటించారు. దీంతో అమెరికన్లపై మరింత భారం పడొచ్చని ట్రంప్ పేర్కొన్నారు.

మరోవైపు, అమెరికాపై వరల్డ్ ట్రేడ్ సెంటర్ (డబ్ల్యూటీవో)లో ఫిర్యాదు చేస్తామని చైనా ప్రకటించింది. అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యతో అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడి అవకాశాలు ఏమేరకు ఉంటాయనే విషయం

అటుంచితే.. ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు మాత్రం అధికంగా ఉందని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇవి అమెరికా పౌరులను మరింత ఇబ్బందులకు గురిచేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే అన్నింటికి సిద్ధంగా ఉండాలని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

## కుంభమేళా తొక్కిసలాట పిల్‌ను
# తిరస్కరించిన సుప్రీంకోర్టు..



ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో 30 మంది మృతి చెందగా.. మరో 60 మంది భక్తులు తీవ్ర గాయాలపాలైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనకు సంబంధించిన యూపీ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఓ న్యాయవాది వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరం అని, ఆందోళన కల్గించే అంశమని చెబుతూ నే.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఫిబ్రవరి 29వ తేదీ మౌని అమావాస్య రోజు వేకువజామున తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మంది తీవ్రంగా గాయపడినట్లు యూపీ సర్కారు వెల్లడించింది. అయితే ఈ ఘటనకు కారణం యూపీ ప్రభుత్వ అధికారులే అంటూ ఓ న్యాయవాది సుప్రీం కోర్టులో పిల్ వేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. ఆ పిల్‌ను తిరస్కరించింది. ఈ ఘటనపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ఫిబ్రవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా.. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. వేకువజాము నుంచే త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు కుప్పలు తెప్పలుగా వెళ్లారు. అయితే చీకటిగా ఉండడం, చెత్త డబ్బాలు అడ్డుగా ఉండడంతో అవి కనిపించక కొంత మంది భక్తులు కింద పడిపోయారు. అది గమనించికుండా వెళ్లి మరికొంత మంది భక్తులు వారిపై పడగా.. తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా.. మరో 60 మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఘటనకు కారణం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమేనని.. సర్కారు అధికారులే దీనిపై బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ కోరారు. అలాగే భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా ఉండేందుకు వీఐపీ ట్రీట్‌మెంట్‌ను రద్దు చేయాలని సూచించారు.

తాజాగా దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈఘటనపై ఇప్పటికే జ్యూడీషియల్ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యమే హైకోర్టులో కూడా దాఖలు అయిందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని.. ఆందోళన కల్గించే అంశమని చెప్పుకొచ్చింది. ఈక్రమంలోనే ఈ పిల్‌ను తిరస్కరించి.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది.

# సీఈసీకి బీజేపీ ఆఫరిచ్చింది..

**ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.**



నిర్వహించబోతున్నారు. అయితే ప్రచార కార్యక్రమాలు నేటితోనే ముగిసిపోతుండగా.. ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ బీజేపీతో పాటు సీఈసీపై ఘాటు విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఏదో పదవి ఇస్తానని హామీ ఇచ్చిందని.. అందుకే ఆయన బీజేపీ చేసే గుండాయిజంపై నోరు మెదపకుండా, చర్యలు తీసుకోకుండా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారంటూ ఆరోపించారు. మరో రెండు రోజుల్లోనే దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. నేడే ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండడంతో.. ఢిల్లీ వ్యాప్తంగా అన్ని పార్టీల వాళ్లు సభలు, ర్యాలీలు నిర్వహించుకుంటూ ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోస్తున్నారు. అయితే తాజాగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ షాకింగ్ కామెంట్లు చేశారు. బీజేపీ ఆఫర్లకు లొంగిన ప్రధాన ఎన్నికల కమిషనర్.. దేశ ప్రజాస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే నేటితో ప్రచార కార్యక్రమాలు ముగిసిపోతుండగా.. చివరి రోజు అన్ని పార్టీల నేతలు ప్రచారాలతో ఢిల్లీని హోరెత్తిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ సైతం.. ప్రధాన ప్రతిపక్షమైన బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే

**కేవలం బీజేపీపైనే కాకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌పై కూడా ఘాటు విమర్శలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ముందు ఈసీ లొంగిపోవడం చూస్తుంటే స్వతంత్ర సంస్థ ఉనికి పూర్తిగా కోల్పోయినట్లు తెలుస్తుందంటూ కేజ్రీవాల్ అన్నారు. ఈ నెలాఖరుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పదవీ విరమణ పొందబోతున్నారని.. ఆయనకు బీజేపీ ఏదో ఆఫర్ ఇచ్చే ఉంటుందంటూ వివరించారు.**

ఉంటుందంటూ వివరించారు. రాష్ట్రపతి పదవినో, గవర్నర్ పదవినో కట్టబెడతానని చెప్పడం వల్లే ఆయన పదవులపై ఆశతో దేశ ప్రజస్వామ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తున్నారంటూ ఆరోపించారు.

ఇప్పటికైనా సీఈసీ రాజీవ్ కుమార్ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి.. ఎన్నికలను న్యాయబద్ధంగా నిర్వహించాలని కోరుతున్నానంటూ కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. మరో రెండు రోజుల్లోనే ఎన్నికలు ఉండనుండగా.. బీజేపీ గూండాలు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులు చేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇంత జరుగుతున్నా ఢిల్లీ పోలీసులు సైతం చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఓవైపు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం తాము అనేక పథకాలు తీసుకు వస్తుంటే.. బీజేపీ మాత్రం గొడవలు సృష్టించేందుకు గూండాలను పంపుతోందని ఆరోపించారు. అలాగే ఓటింగ్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు తమ నేతలకు స్పై కెమెరాలు ఇస్తున్నామని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రజలు ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని.. ఎవరి వల్ల ఢిల్లీకి మంచి జరుగుతుందో బేరీజు వేసుకుని మరీ ఓట్లు వేయాలని వివరించారు.

ఉత్తేజిత దినపత్రిక



# హద్దులుండవు..



ఎన్టీఆర్ 'దేవర'లో 'చుట్టమల్లే' పాట ఎంత వైరలైందో తెలిసిందే. ఆ సాంగ్ విడుదలైన నాటినుంచి ఇప్పటివరకూ సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టిస్తూనే ఉంది. తాజాగా ఈ పాటను బ్రిటిష్ పాప్ సింగర్ ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరన్ పాడారు. దీనికి సంబంధించిన వీడియో క్షణాల్లో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందించారు.

తాజాగా బెంగుళూర్‌లో ఎడ్వర్డ్ క్రిస్టోఫర్ షీరన్ తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ ఈవెంట్‌లో దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్ పాడి ఆడియన్స్‌లో జోష్ నింపారు. బ్రిటిష్ సింగర్ నోట తెలుగు పాట రావడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఎన్టీఆర్ స్పందిస్తూ.. "సంగీతానికి హద్దులు ఉండవు. మీరు ఈ విషయాన్ని మరోసారి నిరూపించారు. మీ గొంతులో చుట్టమల్లే పాట వినడం నిజంగా ప్రత్యేకం" అంటూ ఆ పాప్ సింగర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఆరేళ్ల తర్వాత యంగ్ టైగర్ సోలో రిలీజ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'దేవర' సూపర్ హిట్‌గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా మంచి వసూళ్లు సాధించింది. ఇందులోని పాటలన్నీ భారీ వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ప్రత్యేకించి 'చుట్టమల్లే' సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేసింది. కొన్ని వందల రీల్స్ ఈ పాటపై షేర్ అయ్యాయి. ఎన్టీఆర్ సరసన జాన్వీ నటించిన ఈ సినిమా సీక్వెల్ వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. మొదటిభాగం కంటే రెండోభాగం చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని దర్శకుడు ఇటీవల చెప్పారు. పార్ట్-1లో చూసింది 10 శాతమేనని.. రెండో భాగంలో 100శాతం చూస్తారన్నారు.



# సెట్లో నయన సందడి

ఓ వైపు కథానాయికగా అగ్రతారల సరసన నటిస్తూనే.. మరోవైపు మహిళా ప్రాధాన్య చిత్రాల్లో శక్తిమంతమైన పాత్రల్ని పోషిస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది నాయిక నయనతార. ఓ వైపు కథానాయికగా అగ్రతారల సరసన నటిస్తూనే.. మరోవైపు మహిళా ప్రాధాన్య చిత్రాల్లో శక్తిమంతమైన పాత్రల్ని పోషిస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తుంది నాయిక నయనతార. ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా కథల్ని ఎంచుకుంటున్న ఆమె.. మలయాళ అగ్రకథానాయకుడు మమ్ముట్టితో ఓ సినిమా కోసం జోడీ కట్టినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలన్నింటినీ నిజం చేస్తూ నయన సెట్లోకి అడుగుపెట్టినట్లు తెలుపుతూ.. ఆమె మమ్ముట్టితో కలిసి ఉన్న ఫొటోల్ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. మహేశ్ నారాయణన్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్టులో మోహన్‌లాల్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. 'ఎమ్ఎమ్ఎమ్ఎన్' (వర్కింగ్ టైటిల్) పేరుతో ముస్తాబవుతున్న ఈ సినిమా ఇటీవలే శ్రీలంకలో చిత్రీకరణ ప్రారంభించుకుంది. ఆశీర్వాద్ సినిమాస్ నిర్మిస్తున్న ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్, కుంచాకో బోబన్ తదితరులు నటిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సులో 'తండేల్'.. స్పందించిన నిర్మాత




తాజాగా విడుదలై హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న చిత్రం 'తండేల్' ఈ సినిమా విడుదలైన రోజు నుంచే పైరసీ దీన్ని వేధిస్తోన్న విషయం తెలిసిందే. ఏపీఎస్ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడంపై నిర్మాత బన్నివాసు స్పందించారు. సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తూ పోస్ట్ పెట్టారు. "ఓ మీడియా సంస్థలో వచ్చిన వార్త ద్వారా ఏపీఎస్ఆర్టీసీ బస్సులో తండేల్‌ను ప్రదర్శించారని తెలుసుకున్నాం. ఇది చట్ట విరుద్ధం, అన్యాయం మాత్రమే కాదు సినిమాకు జీవం పోయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోన్న ఎంతోమంది వ్యక్తులను అవమానించడమే. ఒక సినిమా ఎంతోమంది ఆర్టిస్టులు, దర్శకులు, నిర్మాతల కల" అని పేర్కొన్నారు. దీనికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావును బన్నివాసు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

నాగచైతన్య సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 7న థియేటర్లలో విడుదలైంది. దీన్ని పైరసీ చేసి కొందరు ఆన్‌లైన్‌లో అప్ చేయడంతో అది సోషల్ మీడియాలోనూ తెగ షేర్ అవుతోంది. ఇటీవల ఓ లోకల్ ఛానల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. దీని గురించి నిర్మాత బన్నివాసు ప్రెస్‌మీట్‌లో స్పందించారు. "సినిమా పైరసీ వస్తుంది.. చూసేద్దామని చాలామంది అనుకుంటుంటారు. మా 'గీత గోవిందం' సినిమా పైరసీ చేసిన వారిపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వారిలో కొందరు ఇప్పుడిప్పుడే జైలు నుంచి బయటకు వస్తున్నారు. 'గీతా ఆర్ట్స్' సినిమాలను పైరసీ చేసినవారిని, వాటిని డౌన్‌లోడ్ చేసుకొని చూసిన వారిని తేలిగ్గా వదిలేస్తామని అనుకోవద్దు" అని పేర్కొన్నారు.

# 'జాబిలమ్మా నీకు అంత కోపమా' ట్రైలర్ రిలీజ్



తమిళ నటుడు ధనుష్ మెగాఫోన్ పట్టి మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. దర్శకుడిగా ఇటీవల రాయన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ధనుష్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం జాబిలమ్మా నీకు అంత కోపమా. మలయాళ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్, అనిఖా సురేంద్రన్ ఈ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తుండగా పవిష్, మాథ్యూ థామస్ కథానాయకులుగా నటిస్తున్నారు. వెంకటేష్ మీనన్, రబియా ఖాటూన్, రమ్య రంగనర్థన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వండర్‌బేర్ బ్యానర్‌పై ఈ సినిమాను కస్తూరి రాజా, విజయలక్ష్మి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ట్రైలర్ చూస్తుంటే లవ్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ సంగీతం అందిస్తున్నాడు. గత ఏడాది యూట్యూబ్‌లో ట్రెండ్ అయిన గోల్డెన్ స్పారో అంటూ ప్రియాంక మోహనన్ డ్యాన్స్ చేసిన పాట కూడా ఈ సినిమాలోనిదే.

# జైలులో ఉన్నప్పుడే మంచిగా నిద్రపోయాను



తాను జైలులో మాత్రమే మంచిగా నిద్రపోయినట్లు చెప్పుకోచ్చాడు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్. బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ తన నిద్రకు సంబంధించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. తన మేనల్లుడు అర్హాన్ ఖాన్ నిర్వహించిన డంబ్ బిర్యానీ అనే పాడ్‌కాస్ట్‌లో చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యాడు సల్మాన్ ఖాన్. ఈ పాడ్‌కాస్ట్‌లో భాగంగా సల్మాన్ మాట్లాడుతూ.. తాను జైలులో ఉన్నప్పుడే ఎక్కువగా నిద్రపోయినట్లు వెల్లడించాడు.

నాకు సాధారణంగా అందరిలాగా నిద్రపట్టదు. పడుకుంటే గంటన్నర లేదా రెండు గంటలు అంతే నిద్రపోతాను. ఆపై ఏదో ఒక రోజు నెలకు ఒకసారి, ఏడు గంటలు నిద్రపోతాను. షూటింగ్‌లో టైంలో దొరికినప్పుడు షాట్ల మధ్య నిద్రపోతాను. షూటింగ్‌లలో కుర్చీలపై పడుకున్న రోజులు కూడా ఉన్నాయి. అయితే నేను ఎక్కువగా నిద్రపోయిందంటే జైలులో ఉన్నప్పుడే. అక్కడ అయితే ఏ ఇబ్బంది లేకుండా 8 గంటలు నిద్రపోయేవాడిని. నేను ఏం చేయాలనే ప్రదేశాలలో ఉన్నప్పుడు నిద్ర మాత్రమే పోతాను అంటూ చెప్పుకోచ్చాడు.

# 'లైలా' సినిమాకు బాయ్‌కాట్ ట్రెండ్..



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లైలా చిత్రం తాజాగా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో నటుడు 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఒక వర్గానికి కోపం తెప్పించాయి. వివరాల్లోకి వెళితే.. విశ్వక్ నటిస్తున్న తాజా చిత్రం లైలా. ఈ సినిమాకు దర్శకుడు రామ్ నారాయణ్ దర్శకత్వం వహిస్తుండగా.. సాహు గార్లపాటి నిర్మిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా వచ్చి చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ విషెస్ తెలిపాడు. అయితే ఈ వేడుకలో 30 ఇయర్స్ ఇండస్ట్రీ ఫేం పృథ్వీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష పార్టీ వైసీపీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలోని ఓ సన్నివేశం గురించి పృథ్వీ చెబుతూ.. ఇందులో నేను మేకల సత్తిగా చేశానని తెలిపారు. అయితే మేకలు ఎన్ని ఉన్నాయని షాట్ మధ్యలో అడిగితే 150 ఉన్నాయని తెలిపాను. అయితే షాకింగ్ ఎంటో కానీ సినిమా చివరిలో లెక్కేస్తే మొత్తం 11 గొర్రెలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇదేంటో అర్థం కాలేదని, అన్నీ సినిమాలో బ్రహ్మాండంగా పెట్టారంటూ కామెంట్లు చేశారు. అయితే ఈ కామెంట్లు వైసీపీని ఉద్దేశించే చేశాడంటూ వైసీపీ అభిమానులు ఆరోపిస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో 151 సీట్లు గెలిచిన వైసీపీ గత ఎన్నికలలో 11 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యింది. దీంతో పృథ్వీ వైసీపీ గురించే కామెంట్లు చేశాడని లైలా సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ ట్రెండ్‌ని స్టార్ట్ చేశారు. చిత్రబృందం నేడు సాయంత్రం ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణలు చెప్పబోతున్నట్లు తెలుస్తుంది.

# కుమారుడి మాటలు గుర్తుచేసుకున్న సైఫ్ అలీఖాన్




దాడి జరిగిన తర్వాత మొదటిసారి సైఫ్ అలీఖాన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ సమయంలో తన కుమారుడి మాటలు గుర్తుచేసుకున్నారు.

దుండగుడి దాడిలో బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ గాయపడిన విషయం తెలిసిందే. ఆసుపత్రిలో చికిత్స తీసుకొన్న ఆయన ప్రస్తుతం విశాంత్రి తీసుకుంటున్నారు. దాడి తర్వాత మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సైఫ్.. ఆరోజు తన కుమారుడు తైమూర్ మాటలను గుర్తుచేసుకున్నారు. కత్తితో పొడిచినట్లు మొదట తనకు తెలియలేదని చిన్న గాయం అయిందనుకున్నట్లు సైఫ్ అన్నారు. తర్వాత వీపు భాగంలో నొప్పి రావడంతో కత్తితో దాడి చేసినట్లు తెలిసిందన్నారు.

"నాకు వీపులో విపరీతమైన నొప్పి కలిగింది. అప్పుడు గమనిస్తే కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. అది చూసి కరీనాకపూర్ ఎంతో కంగారుపడింది. అందరికీ ఫోన్లు చేసింది. ఎవరూ ఫోన్ తీయలేదు. ఒకరినొకరం చూసుకున్నాం. నేను బాగానే ఉన్నాను.. నాకేం కాదని ఆమెకు ధైర్యం చెప్పాను. తైమూరు నా దగ్గరకు వచ్చి 'నాన్నా.. నువ్వు చనిపోతావా?' అని అడిగాడు. అలా ఏం జరగదన్నాను" అని చెప్పారు.

సైఫ్‌ను ఇబ్రహీం ఆసుపత్రిలో చేర్చినప్పుడు అతడితో పాటు తైమూర్ కూడా ఆసుపత్రికి వచ్చినట్లు లీలావతి వైద్యులు విడుదల చేసిన నివేదికలో ఉంది. దీని గురించి సైఫ్ మాట్లాడుతూ.. "దాడి జరిగిన తర్వాత కొంతసేపటికి నా కుమారుడు చాలా కూల్‌గా ఆలోచించాడు. 'నేనూ మీతో వస్తాను' అని ఆసుపత్రికి వచ్చాడు. నేను కూడా ఒంటరిగా వెళ్లాలనుకోలేదు. అందుకే నాతోపాటు తైమూర్‌ను తీసుకెళ్లాను. ఒకవేళ నాకు ఏమైనా జరిగినా ఆ సమయంలో నా కుమారుడు నా పక్కనే ఉండాలని కోరుకున్నాను" అని సైఫ్ వివరించారు. ముగ్గురూ ఆటోలోనే ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. మరోవైపు ఈ దాడి కేసులో కీలక పురోగతి కనిపిస్తోంది. దర్యాప్తులో భాగంగా ముంబయి పోలీసులు ఇటీవల ఐడెంటిఫికేషన్ పెరేడ్ చేపట్టారు. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను ఈ కేసులో ప్రత్యక్ష సాక్షులైన సైఫ్ ఇంటి సహాయకులకు చూపించారు. ఆర్థర్ జైలులో అధికారుల సమక్షంలో జరిగిన ఈ ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో నిందితుడిని వారు గుర్తించారు. సైఫ్‌పై దాడి చేసింది అతడేనని తెలిపారు.

# ప్రియుడికి ప్రేమతో విషెస్..



పాయల్ రాజ్‌పుత్ తాజాగా తన లవర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపింది. పంజాబీ ఇండస్ట్రీలో ఉన్నప్పుడు పాయల్ రాజ్‌పుత్‌కు ఈ సౌరభ్ ధింగ్రాకు పరిచయం, ప్రేమ వంటివి ఏర్పడినట్టుగా ఉన్నాయి. నిత్యం పాయల్ వెంటే ఇతగాడు కనిపిస్తుంటాడు. షూటింగ్‌కి ఎక్కడకు వెళ్లినా ఇతగాడు ఉంటాడు. ఇక పాయల్‌కు మేనేజర్‌గానూ వ్యవహరిస్తున్నాడని పిస్తోంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ డేటింగ్ అంటూ చక్కర్లు కొట్టేస్తున్నారని ఆ ఫోటోలను చూస్తేనే తెలుస్తోంది. పాయల్ రాజ్‌పుత్ ప్రస్తుతం తెలుగు తెరపై ఎక్కువగా సందడి చేయడం లేదు. మంగళవారం అంటూ మంచి చిత్రాన్ని తన ఖాతాలో వేసుకుంది. నటిగానూ మెప్పించే ప్రయత్నం చేసింది. కానీ పాయల్‌కు మళ్లీ ఓ మంచి ఆఫర్ రాలేదనిపిస్తోంది. వెంకటలచ్చిమి అనే ప్రాజెక్టులో పాయల్ అయితే నటిస్తోంది. ఈ మధ్యే మంగళవారం సీక్వెల్‌కు సంబంధించిన రూమర్లు వచ్చాయి. అయితే ఈ రెండో పార్టులో మాత్రం పాయల్ నటించడం లేదని, ఆమె పాత్రతో సంబంధం లేదని అంటున్నారు.

ఇక పాయల్ ఇప్పుడు మళ్లీ బిజీ అయ్యే ఛాన్స్ అయితే కనిపించడం లేదు. ఇక పాయల్ ఎక్కువగా తన ప్రియుడు మీదే ఫోకస్‌తో ఉన్నట్టుగా కనిపిస్తోంది. అతనితో కలిసి ఈ మధ్య ఓ ప్రైవేట్ ఆల్బమ్ కూడా చేసింది. ఈ ఇద్దరూ కూడా ప్రస్తుతం డేటింగ్‌లో ఉన్నారని, ఇక త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కుతారని అంతా అనుకుంటున్నారు. మరి పాయల్ మాత్రం ఇంకా ఈ రిలేషన్ మీద అధికారికంగా స్పందించలేదు. ఈ ఫోటోలు, ఈ పోస్టులు చూస్తే మాత్రం ఇంకా ప్రత్యేకంగా చెప్పాల్సిన పని ఏముందని అంతా అనుకుంటున్నారు. తాజాగా పాయల్ రాజ్‌పుత్ తన ప్రియుడికి ప్రేమగా బర్త్ డే విషెస్ చెప్పింది. నువ్వే నా ప్రపంచం.. అలాంటి నా ప్రపంచానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు.. నీలాంటి వాడు నాకు దొరకడం నా అదృష్టం.. ఎలాంటి పరిస్థితుల్లోనూ నన్ను విడిచి పెట్టకుండా నాకు అండగా నిలబడుతావ్.. నాపై ఇంత ప్రేమను కురిపిస్తూ.. నాకు మార్గదర్శకంగా ఉంటున్నందుకు థాంక్స్.. ఆ దేవుడు నీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ ప్రత్యేకమైన రోజున కోరుకుంటున్నాను.. అని పాయల్ పోస్ట్ వేసింది. పాయల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీ అవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఆమెకు మళ్లీ అజయ్ భూపతి ఛాన్స్ ఇచ్చే వరకు బ్రేక్ వచ్చేలా కనిపించడం లేదు. ఆర్ఎక్స్ 100 తరువాత మళ్లీ మంగళవారం మూవీతోనే ట్రెండ్ అయింది. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.

# అది అసలు జరిగే పనేనా?..

పవన్ కళ్యాణ్ తీన్ మార్ రీ రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. గత ఏడాది బండ్ల గణేష్ సైతం తీన్ మార్ రీ రిలీజ్ అంటూ సందడి చేశారు. కానీ గబ్బర్ సింగ్ లైన్‌లోకి వచ్చింది. రీ రిలీజ్ కోసం పెట్టిన ప్రెస్ మీట్, అందులో బండ్ల గణేష్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచ్ బాగానే వైరల్ అయింది. ఇక ఇప్పుడు తీన్ మార్ గురించి, దాని డబ్బింగ్ సమస్యల గురించి ఓ నెటిజన్ కంప్లైంట్ చేశాడు. దానికి బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యాడు.

బండ్ల గణేష్ తీన్ మార్ రీ రిలీజ్ కోసం చాలానే కష్టపడుతున్నాడు. గత ఏడాదే తీన్ మార్ రీ రిలీజ్ చేస్తానని అన్నాడు. కానీ అప్పటికే పోటీలోకి గబ్బర్ సింగ్, గుడుంబా శంకర్ వంటి చిత్రాలు వచ్చాయి. ప్రతీ ఏడాది పవన్ కళ్యాణ్ చిత్రాలు రీ రిలీజ్ అవుతూనే ఉన్నాయి. తొలిప్రేమ, తమ్ముడు, జల్సా, ఖుషి ఇలా అన్ని చిత్రాలు రీ రిలీజ్ అయ్యాయి. ఇక తీన్ మార్ మూవీని మరోసారి చూడాలని ఫ్యాన్స్ కూడా కోరుతున్నారు. బండ్ల గణేష్ కూడా తీన్ మార్ మూవీని మళ్లీ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు.

తాజాగా తీన్ మార్ డబ్బింగ్ మీద ఓ ఫ్యాన్ ఫిర్యాదు చేశాడు. అసలు ఇలా లైవ్ డబ్బింగ్ ఎందుకు ఓకే చేశావ్ అన్నా.. థియేటర్లో అసలు డైలాగ్స్ కూడా వినిపించలేదు అని ట్వీట్ వేశాడు. దీనిపై బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యాడు.. ఓకే ఇప్పుడు మళ్లీ డబ్బింగ్ చేయించి.. మంచిగా మిక్సింగ్ చేసి రీ రిలీజ్ చేస్తాను అని మాటిచ్చాడు. కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇది



సాధ్యమేనా? అని అంతా అనుకుంటున్నారు.

మళ్లీ డబ్బింగ్, మిక్సింగ్ అంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. మళ్లీ డబ్బింగ్‌లో ఏదైనా ఇష్యూ వస్తే.. ఆర్టిస్టులు చెప్పేందుకు ముందుకు వస్తారా? అసలు వాళ్ల డేట్లు ఇప్పుడు దొరుకుతాయా? అన్నది కూడా డౌటే. కానీ బండ్లన్న మాత్రం ఇలా అభిమానికి మాత్రం మాటిచ్చేశాడు. చూస్తుంటే బండ్లన్న తీన్ మార్ రీరిలీజ్ పట్ల పంతంతోనే ఉన్నాడనిపిస్తోంది.

బండ్లన్న మళ్లీ ఓ బ్లాక్ బస్టర్ సినిమాను తీస్తానని అన్నాడు. కానీ ఇంత వరకు అడుగు ముందుకు పడలేదు. కాంబినేషన్ సెట్ అవ్వడం లేదో.. మరేతర కారణాలు ఏమైనా ఉన్నాయో గానీ.. ఇంత వరకు బండ్ల గణేష్ కొత్త మూవీకి సంబంధించిన అప్డేట్ రాలేదు. ఒకప్పుడు వరుసగా స్టార్ హీరోలతో సినిమాలు తీసి బ్లాక్ బస్టర్లు అందుకున్న సంగతి తెలిసిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,